Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU




అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue) : 318 పేజీలు (Pages) : 8 వెల : రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

బుధవారం, 5 - 8 - 2026

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com NI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

# రెండేళ్ల పాలనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రొగ్రెస్ రిపోర్ట్

## - ఆర్థిక పరిస్థితిపై ప్రొగ్రెస్ రిపోర్ట్‌ను మీడియాకు ప్రజెంట్ చేసిన సీఎం చంద్రబాబు

**అమరావతి, (రాజధాని వార్తలు):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ...2019-24 మధ్య కాలంలో నాటి ప్రభుత్వం ప్రజలను వేధించింది. ఆ ప్రభుత్వం ప్రజలను అణగదొక్కింది.. దీంతో నిశ్శబ్ధ విప్లవం వచ్చింది. 57 శాతం ఓట్లు మాకు వచ్చాయి.. 94 శాతం స్ట్రైక్ రేటుతో సీట్లు సాధిం చాం. ఎన్డీఏ కూటమిగా ప్రజల్లోకి వెళ్లాం.. మాసివ్ విక్టరీ సాధిం చాం. ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత ఏడు శాఖలపై శ్వేత పత్రాలు విడుదల చేశాం. ఇప్పుడు రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్నాం... ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని వివరిస్తూ ప్రొగ్రెస్ రిపోర్ట్ ఇస్తున్నాం. ఇరిగేషన్, స్టీల్, ఏఐ, ఐటీ, ఫార్మా వంటి రంగాలను ఉత్తరాంధ్రలో అభివృద్ధి చేస్తున్నాం. 2014లో విభజన జరిగింది... ఏపీ వ్యవసాయాధారిత రెవెన్యూ రాష్ట్రంగా ఏర్పడింది. రాజధానిని కోల్పోయాం... ఎక్కడ ఉండాలో కూడా తెలియని పరిస్థితి.. బస్సులో బస చేసి పాలన చేపట్టాం. విభజన సందర్భంగా వచ్చిన నష్టాన్ని భరించాం...కానీ 2019-24 మధ్యలో విధ్వంసం జరిగింది. వ్యవస్థలను నిర్వీర్యం చేశారు... ప్రజలు, అధికారులు, పోలీసులు అంతా భయపడిపోయే పరిస్థితి. అన్ని వ్యవస్థలపై దాడి చేశారు.. ఏపీ బ్రాండ్‌ను కూడా దారుణంగా దెబ్బతీశారు. ఇతర ప్రాంతాల్లో ఏపీ వాసులంటే చిన్న చూపు చూసే పరిస్థితి వచ్చింది. ఏపీలో తమ కంపెనీలను పెట్టమని పారిశ్రామిక వేత్తలు పారిపోయిన పరిస్థితి. ఆదాయం రావాలన్నా అభివృద్ధి జరగాలన్నా పెట్టుబడులు రావాలి. ఉమ్మడి రాష్ట్రంలో తలసరి ఆదాయం రూ.95,231గా ఉంది. విభజన తర్వాత తెలంగాణ తలసరి ఆదాయం రూ.1,24,104గా ఉంది... ఏపీ రూ. 93,903కు పడిపోయింది. రెండు రాష్ట్రాల మధ్య తలసరి ఆదాయంలో రూ.30,201 గ్యాప్ ఏర్పడింది. రాజధానిని కోల్పోవడం వల్ల, ఎక్కువ జనాభా, తక్కువ ఆదాయ వనరులతో రాష్ట్రం ఏర్పడడంతో ప్రజల తలసరి ఆదాయం తగ్గిపోయింది. ఈ పరిస్థితి నుంచి అభివృద్ధి చేసేందుకు కష్టపడ్డాం. ఇలాంటి పరిస్థితులు ఉండగానే 30.5 శాతం మేర సీఏజీఆర్ వృద్ధి జరిగింది...ఇది చారిత్రాత్మకం. జీఎస్డీపీ 13.5 శాతంగా ఉంది. అప్పుల జీఎస్డీపీ రేషియో 28.38 శాతంగా ఉంది. అభివృద్ధి చేస్తూ రాష్ట్రాన్ని గాడిలో పెట్టగలిగాం కాబట్టి.. ఏపీ, తెలంగాణల మధ్య ఉన్న రిసోర్స్ గ్యాప్ 10 శాతం నుంచి 8 శాతానికి తీసుకురాగలి 2 శాతం మేర గ్యాప్ తగ్గించాం. 2024 ఎన్నికల్లో రాష్ట్రాన్ని పునర్ నిర్మిస్తామని చెప్పాం... బ్రాండ్ ఏపీని తిరిగి వచ్చేలా చేస్తామని హామీ ఇచ్చాం. ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ప్రయత్నించాం...వాటిని నెరవేరుస్తున్నాం... ఎవ్వరూ ఊహించని విధంగా చెప్పిన విధంగా.. చెప్పిన తేదీల్లో




సంక్షేమాన్ని అమలు చేస్తున్నాం. ఆదాయం రావాలంటే అభివృద్ధి రావాలి.. దానికి ప్రాధాన్యత ఇస్తున్నాం. సుస్థిరత కోసం అన్ని రకాల చర్యలు తీసుకున్నాం... కొత్త పాలసీలను ప్రవేశపెట్టాం. 2014-19 మధ్య కాలంలో జీఎస్డీపీ గ్రోత్ ఏపీ 13.50 శాతంగా ఉంటే.. తెలంగాణలో 13.70 శాతంగా ఉంది. 2019-24 మధ్య కాలంలో ఇదే జీఎస్డీపీ గ్రోత్ ఏపీ 10.30 శాతానికి పడిపోయింది... తెలంగాణ 11.40 శాతంగా ఉంది. 2024-26 విషయానికొచ్చేసరికి ఏపీ జీఎస్డీపీ గ్రోత్ 11.30 శాతంగా ఉంటే... తెలంగాణ 10.70 శాతంగా ఉంది. 2019-24 మధ్య రాష్ట్ర ఆర్థిక వృద్ధి మందగించింది. 2014-19లో ఉన్న వృద్ధిరేటును కొనసాగించి ఉంటే ఏపీకి అదనంగా రూ.6.94 లక్షల కోట్ల జీఎస్డీపీ వచ్చేది. 13.5 శాతం వృద్ధిరేటు కొనసాగి ఉంటే అదనంగా రూ.76,195 కోట్ల ఆదాయం సమకూరేది. రెవెన్యూ పెరిగేది.. అప్పులు చేసే పరిస్థితి తప్పేది. తెలంగాణతో తలసరి ఆదాయ అంతరం 2018-19లో రూ.55,817 ఉండగా.. 2023-24 నాటికి రూ.1,06,854కు పెరిగింది. 2025-26లో తలసరి ఆదాయం రూ.2,94,507గా ఉంది. 2014-19 సగటు వృద్ధిరేటు 13.21 శాతమే కొనసాగి ఉంటే 2025-26లో ఏపీ తలసరి ఆదాయం రూ.3,67,115 ఉండేది. ప్రభుత్వం మారినందు వల్ల రాష్ట్రానికి జరిగిన నష్టమిది. ప్రభుత్వం సరిగా ఉంటే ప్రజల జీవితాలు మారుతాయి. సరైన నాయకత్వం ఉంటే అందరి జీవితాలు బాగుంటాయి. 2014-19 మధ్య కాలంలో అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టుగా నిర్మాణానికి శ్రీకారం చుట్టాం... పట్టిసీమ ఎత్తిపోతల పథకం పూర్తి చేశాం. పోలవరం పనులు 72 శాతం వరకు పూర్తయ్యాయి... నాలుగు విమానాశ్రయాల విస్తరణ.. మరో రెండు కొత్త విమానాశ్రయాల పనులు ప్రారంభించాం. మూడు పోర్టు పనులకు శ్రీకారం చుట్టాం... రహదారి నెట్‌వర్క్‌లో 4,387 కి.మీ. విస్తరణ... కియా, ఏషియన్ పెయింట్స్, ఇసుజు, ఫాక్స్‌కాన్ వంటి భారీ పెట్టుబడులను ఆకర్షించాం. విశాఖ-చెన్నై, చెన్నై-బెంగళూరు పారిశ్రామిక కారిడార్ల పనులు ప్రారంభించాం. 2019-24 మధ్యన అమరావతి పనులు నిలిచిపోయాయి.. పోలవరం డయాఫ్రం వాల్ దెబ్బతింది. విద్యుత్ రంగంలో పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ల రద్దుతో ఇబ్బందులు ఏర్పడ్డాయి. విద్యుత్ వ్యవస్థను నిర్వీర్యం చేశారు.. రూ.32 వేల కోట్లు భారం వేశారు. రూ.1.30 లక్షల కోట్లకు అప్పును పెంచారు. విద్యుత్‌ను వినియోగించుకోకుండా రూ.9 వేల కోట్లు చెల్లింపులు జరిపారు. ఆదాయం రావాలన్నా అభివృద్ధి జరగాలన్నా పెట్టుబడులు రావాలి. ఉమ్మడి రాష్ట్రంలో తలసరి ఆదాయం రూ.95,231గా ఉంది. విభజన తర్వాత తెలంగాణ తలసరి ఆదాయం రూ.1,24,104గా ఉంది... ఏపీ రూ.93,903కు పడిపోయింది. రెండు రాష్ట్రాల మధ్య తలసరి ఆదాయంలో రూ.30,201 గ్యాప్ ఏర్పడింది. రాజధానిని కోల్పోవడం వల్ల, ఎక్కువ జనాభా, తక్కువ ఆదాయ వనరులతో రాష్ట్రం ఏర్పడడంతో ప్రజల తలసరి ఆదాయం తగ్గిపోయింది. ఈ పరిస్థితి నుంచి అభివృద్ధి చేసేందుకు కష్టపడ్డాం. జీఎస్డీపీ 13.5 శాతంగా ఉంది. అప్పుల జీఎస్డీపీ రేషియో 28.38 శాతంగా ఉంది. అభివృద్ధి చేస్తూ రాష్ట్రాన్ని గాడిలో పెట్టగలిగాం కాబట్టి.. ఏపీ, తెలంగాణల మధ్య ఉన్న రిసోర్స్ గ్యాప్ 10 శాతం నుంచి 8 శాతానికి తీసుకురాగలి 2 శాతం మేర గ్యాప్ తగ్గించాం. 2024 ఎన్నికల్లో రాష్ట్రాన్ని పునర్ నిర్మిస్తామని చెప్పాం... బ్రాండ్ ఏపీని తిరిగి వచ్చేలా చేస్తామని హామీ ఇచ్చాం. ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ప్రయత్నించాం...వాటిని నెరవేరుస్తున్నాం... ఎవ్వరూ ఊహించని విధంగా చెప్పిన విధంగా.. చెప్పిన తేదీల్లో సంక్షేమాన్ని అమలు చేస్తున్నాం. ఆదాయం రావాలంటే అభివృద్ధి రావాలి.. దానికి ప్రాధాన్యత ఇస్తున్నాం. సుస్థిరత కోసం అన్ని రకాల చర్యలు తీసుకున్నాం... కొత్త పాలసీలను ప్రవేశపెట్టాం. చెప్పినవన్నీ ఇచ్చాం.. కొన్నింటి విషయాల్లో చెప్పిన వాటికంటే ఎక్కువే చేశాం. పేద-ధనికుల మధ్య ఆర్థిక అసమానతలు తగ్గించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సాధికారత కోసం ప్రయత్నిస్తున్నాం... వారికి చక్కటి విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. బడుగుల పిల్లల కోసం ఐఐటీ, నీట్, యూపీపీఎస్సీ వంటి పోటీ పరీక్షలకు ప్రిపేర్ చేస్తున్నాం. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో భారీ SHG నెట్‌వర్క్ ఏర్పాటు చేశాం. 2026-27లో 5 లక్షల మహిళా పారిశ్రామికవేత్తలను తీర్చిదిద్దే లక్ష్యంగా పని చేస్తున్నాం...దీనికోసం రూ.2,246 కోట్ల మేర క్రెడిట్ సపోర్ట్ అందిస్తున్నాం. బ్యాంకుల ద్వారా డ్వాక్రా మహిళలు రూ.43,219 కోట్ల రుణాలను పొందగలుగుతున్నారు. డ్వాక్రా ఉత్పత్తుల కోసం స్వయం బ్రాండ్ ఏర్పాటు చేశాం. పీపీపీ ద్వారా చాలా అభివృద్ధి జరుగుతుంది.. ప్రజలకు చాలా మేలు జరిగింది. పీపీపీ ద్వారా జరిగిన అభివృద్ధిని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. మూలధన వ్యయానికి ఎక్కువగా ఖర్చు పెడుతున్నాం. 2019-24 మధ్యనున్న ప్రభుత్వంతో పోల్చుకుంటే.. ఒకటిన్నర రెట్లు ఎక్కువగా మూలధన వ్యయం కింద ఖర్చు పెడుతున్నాం. రాష్ట్రాన్ని విషవలయం నుంచి డెవలప్మెంట్ సైకిల్ వైపు తీసుకెళ్తున్నాం. దీని కోసం ఇన్వెస్టర్ ఫ్రెండ్లీ పాలసీలు తెచ్చాం. గత రెండేళ్ల కాలంలో అమరావతి కోసం రూ.10 వేల కోట్లు, పోలవరానికి రూ.8,300 కోట్లు, పోర్టులకు రూ.5437 కోట్లు, జల్ జీవన్ మిషన్‌కు రూ.1,142 కోట్లు, ఎయిర్ పోర్టులకు రూ.2,302 కోట్లు, రోడ్ నెట్ వర్క్ కోసం రూ.3,439 కోట్లు ఖర్చు పెట్టాం. ఇవి కాకుండా జాతీయ రహదారుల కోసం ఇప్పటి వరకు రూ.38,800 కోట్లు, రైల్వేల కోసం రూ.64,417 కోట్లను కేంద్రం రాష్ట్రంలో ఖర్చు పెట్టింది.

# మంత్రులు అనిగాని సత్యప్రసాద్, నారాయణతో కలిసి అమరావతి రాజధాని పనులు పరిశీలించిన రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

## - రాజధాని నిర్మాణ పనులు జోరుగా సాగుతున్నాయి : మంత్రి సవిత



**అమరావతి, (రాజధాని వార్తలు):** అమరావతి మొదటి దశ నిర్మాణ పనులు 2028 ఆగస్టు నాటికి పూర్తిగా పూర్తి చేస్తాం. 30 వేల మందికిపైగా కార్మికులు రేయింబవళ్లు పనిచేస్తున్నారు. ప్రపంచంలోనే అత్యంత పొడవైన సెక్రటేరియట్ భవనాన్ని 210 మీటర్ల ఎత్తులో నిర్మిస్తున్నాం. ప్రజలకు ఒకే దగ్గర సేవలు అందించేలా ఒకేచోట సచివాలయం, హెచ్ ఓడీ టవర్లు నిర్మిస్తున్నాం.. ఇప్పటికే నెలపాడులోని MLA, MLC టవర్ల నిర్మాణం పూర్తయ్యాయి... ఆగస్టు 15న ఈ టవర్లను MLA, MLCలకు అందజేయనున్నారు. 2028 నాటికి సచివాలయం, హైకోర్టు, అసెంబ్లీ తదితర ఐకానిక్ భవనాల నిర్మాణాలను పూర్తి చేయబోతున్నాం. సీఎం చంద్రబాబు, మంత్రి నారాయణ ఎప్పటికప్పుడు కాంట్రాక్టు సంస్థలతో నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ...పనులు పర్యవేక్షిస్తూ వస్తున్నారు. సీడ్ యాక్సెస్ రోడ్డు, కనెక్టివిటీ రోడ్ల నిర్మాణ పనులు కూడా పురోగతిలో ఉన్నాయి. జగన్ రాష్ట్రాభివృద్ధికి సైంధవుడిలా అడ్డుతగులుతున్నాడు. ప్రపంచం మెచ్చేలా గ్రీన్ ఫీల్డ్ రాజధానిని సీఎం చంద్రబాబు నిర్మిస్తుండడం చూసి జగన్ ఓర్వలేకపోతున్నాడు. హైటెక్ సిటీ సైబరాబాద్‌ను నిర్మించి ఇప్పటికే ప్రపంచ పటంలో సీఎం చంద్రబాబు నిలిచిపోయారు...ఇప్పుడు మరో రాజధాని అమరావతిని నిర్మించి ప్రజల గుండెల్లో సీఎం చంద్రబాబు శాశ్వత గూడు కట్టుకోవడం జగన్‌కు ఇష్టం లేదు. అందుకే, అమరావతి రాజధానికి అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నాడు. 2019 ఎన్నికల ముందు అమరావతికి జై కొట్టాడు... రాజధానిలోనే ఇల్లు కట్టుకున్నాని ప్రజలను మోసగించాడు. అధికారంలోకి రాగానే తన అసలు రూపాన్ని జగన్ బయటపెట్టాడు. 3 రాజధానులు అంటూ 5 ఏళ్లలో ఏ ప్రాంతాన్ని కూడా అభివృద్ధి చేయలేదు. రాజధాని లేని రాష్ట్రంగా ఏపీని మార్చేశారు. 3 ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేశాడు...ప్రజలు ఛీ కొట్టడంతో... ఇప్పుడు మావిగన్ అంటూ మరో డ్రామా ఆడుతున్నాడు. మావిగన్ ఎక్కడుందో కూడా తెలియని అజ్ఞాని జగన్. జగన్ ఎన్ని కుట్రలు పన్నినా...తెలుగు జాతి గర్వపడేలా అమరావతి రాజధానిని సీఎం చంద్రబాబు నిర్మించి తీరుతారు...జగన్ ది విధ్వంసం క్రెడిట్... మాది అభివృద్ధి క్రెడిట్. రప్పా రప్పా నరకడం, విధ్వంసం, దోపిడీ, అరాచకం జగన్ క్రెడిట్. దౌర్భాగ్యపు జగన్ క్రెడిట్‌లు కావాలని ఎవరూ ఆశించారు. నిరసనల పేరుతో రాష్ట్రంలో జగన్, వైసీపీ నాయకులు విధ్వంసం సృష్టిస్తున్నారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ టవర్లు, మంత్రులు నివాసాలు అద్భుతంగా నిర్మించారు : మంత్రి సవిత.



# కూటమి ప్రభుత్వంలోనే రహదారుల అభివృద్ధి



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** కూటమి ప్రభుత్వంలో రహదారులకు మహర్దశ వచ్చినట్టు పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. సామర్లకోట పట్టణంలోని 27వ వార్డు ప్లీడర్ గారి తోటలో సోమవారం రూ. 6.50 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. అలాగే ప్లీడర్ గారి తోట నుంచి అర్బన్ హెల్త్ సెంటర్ వరకు 150 మీటర్ల పొడవున రూ. 16.50 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డుకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రహదారులను ఏమాత్రం పట్టించుకోని కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి కాకుండానే నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో రహదారుల సమస్యలు పరిష్కరిస్తున్నట్టు చెప్పారు. రానున్న రోజుల్లో ప్రజలకున్న అన్ని సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించి సూపరిపాలన అందించనున్నట్టు ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్ కనకారావు, కూటమి నాయకులు బడుగు శ్రీకాంత్, కంటే జగదీశ్ మోహన్, బలుసు వాసు, యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, వల్లూరి దొరబాబు, సరోజ వాసు, అత్తిలి కృష్ణ, మడగల శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అందుబాటులో సన్న రకం బియ్యం

## - విక్రయ కేంద్రం ప్రారంభంలో ఎమ్మెల్యే, డిసిసిబి చైర్మన్‌లు



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పెద్దాపురం రైతు బజార్‌లో తక్కువ ధరకే బియ్యం విక్రయాల కౌంటర్‌ను ఎమ్మెల్యే నిమ్మకాయల చినరా జప్ప, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) లు సోమవారం ప్రారంభించారు. ప్రజలకు ఆర్థిక ఉపశమనం కలిగిస్తూ, బహిరంగ మార్కెట్ కంటే తక్కువ ధరలకే బియ్యం అందించే ప్రత్యేక కౌంట ర్‌ను స్వర్ణ పెద్దాపురం రైతు బజార్‌లో రైస్ మిల్లర్ల సౌజన్యంతో రైస్ మిల్లుల అవుట్‌లెట్ స్టోర్లలో తగ్గించిన ధరలకే నాణ్యమైన బియ్యాన్ని ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా బహిరంగ మార్కెట్‌లో రూ. 62 ఉన్న స్టీమ్ బియ్యం (బి.పి.టి.)ను ప్రత్యేక కౌంటర్లలో రూ. 52 లకే, అలాగే బహిరంగ మార్కెట్‌లో రూ. 58 ఉన్న రా బియ్యం (బి.పి.టి.) ను రూ. 50లకే విక్రయిస్తున్నట్టు ఎమ్మెల్యే చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 115 రైతు బజార్ల బియ్యం కౌంటర్లు, 500 రైస్ మిల్లర్ల ప్రత్యేక పాయింట్ల ద్వారా ఈ విక్రయాలు సాగుతున్నాయన్నారు. "మాటల్లో కాదు – చేతల్లో సంక్షేమం" అనే ధ్యేయంతో కూటమి ప్రభుత్వం చేపట్టిన ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజు, సివిల్ సప్లై డైరెక్టర్ తుమ్మల పద్మజ, మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు నూనే మంగాలక్ష్మి రామారావు, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, కూటమి నాయకులు, సివిల్ సప్లై అధికారులు పాల్గొన్నారు.

# ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు - 2026 పోస్టర్లను ఆవిష్కరించిన అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్






**అనకాపల్లి, (రాజధాని వార్తలు):** అనకాపల్లి జిల్లాలో ఆగస్టు 1 నుండి 7 వరకు నిర్వహిస్తున్న ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సంద ర్భంగా సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పుట్టిన వెంటనే తల్లిపాలను ప్రారంభించడం, తొలి ఆరు నెలల పాటు శిశువుకు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం, అనంతరం తగిన పోషక ఆహారంతో పాటు తల్లిపాలను కొనసాగించడం వల్ల శిశువుల ఆరోగ్యకరమైన ఎదుగుదల, అభివృద్ధికి కలిగే ప్రయోజనా లపై అవగాహన కల్పించారు. అలాగే జిల్లాలోని ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది మరియు సంబంధిత శాఖల అధికారులు తల్లిపాల ప్రాముఖ్యతను ప్రతి తల్లి, కుటుంబానికి చేరవేసి ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ అచ్చుతకుమారి, జిల్లా వ్యాధి నిరోధక టీకా అధికారి డా.చంద్రశేఖర్ దేవ్, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సూర్యలక్ష్మి, ప్రాజెక్ట్ డైరెక్టర్ (ఐసీడీఎస్), సీడీపీఓలు పాల్గొన్నారు.

# మాటల్లో కాదు – చేతల్లో సంక్షేమం





**అమలాపురం, (రాజధాని వార్తలు):** ప్రజలకు ఆర్థిక ఉపశమనం కలిగిస్తూ బహిరంగ మార్కెట్‌కంటే తక్కువ ధరలకే బియ్యం అందించే ప్రత్యేక కౌంటర్‌ను అమలాపురం రైతు బజార్‌లో ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ వైఖోమ్ నిడియా దేవితో కలిసి సోమవారం ప్రారంభించారు. మాటల్లో కాదు చేతల్లో అమలు చేస్తూ ప్రజల పక్షాన నిలబడి కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే అన్నారు. ఆగస్టు 1వ తేదీ నుండి రైస్ మిల్లర్ల సౌజన్యంతో రైతు బజార్లు, రైస్ మిల్లుల అవుట్‌లెట్ స్టోర్‌లలో తగ్గించిన ధరలకే నాణ్యమైన సన్న బియ్యాన్ని ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింద న్నారు. బహిరంగ మార్కెట్‌లో రూ.62 ఉన్న స్టీమ్ బియ్యం (బి.పి.టి.) ను ప్రత్యేక కౌంటర్లలో రూ.52 లకే, అలాగే బహిరంగ మార్కెట్‌లో రూ.58 ఉన్న రా బియ్యం (బి.పి.టి.)ను రూ.50 లకే విక్రయిస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 115 రైతు బజార్లలో బియ్యం కౌంటర్లు, 500 రైస్ మిల్లర్ల ప్రత్యేక పాయింట్ల ద్వారా ఈ విక్రయాలు సాగుతున్నాయని ఎమ్మెల్యే ఆనందరావు తెలిపారు.

అలాగే ఉప్పలగుప్తం మండలం తహసిల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సన్న బియ్యం విక్రయ కేంద్రాన్ని ఎమ్మెల్యే ఆనందరావు ప్రారంభించారు. మాటల్లో కాదు చేతల్లో సంక్షేమం అనే గేయంతో ప్రభుత్వం చేపట్టిన ఈ అవకాశాన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఆనందరావు కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# తెలుగు జాతి గర్వించేలా అమరావతి

**- మంత్రులు అనగాని సత్యప్రసాద్, సవిత - 2028 నాటికి నిర్మాణాలు పూర్తి - అద్భుతంగా మంత్రులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల నివాసాలు - జోరుగా రాజధాని రహదారుల నిర్మాణాలు - ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోనున్న సీఎం చంద్రబాబు - అబద్ధపు పునాదులపై ఏర్పడిన వైసీపీ : మంత్రి అనగాని - చదువు గురించి జగన్ ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది - మంత్రి నారా లోకేశ్‌తో జగన్‌కు పోలికే లేదు - జగన్ ది విధ్వంసం... మాది అభివృద్ధి : మంత్రి సవిత - మావిగన్ ఎక్కడుందో కూడా తెలియని అజ్ఞాని జగన్ - వైసీపీ అరాచకాలపై మంత్రి సవిత మండిపాటు - అమరావతిలో పనులు పరిశీలించిన మంత్రులు అనగాని, నారాయణ, సవిత**





**అమరావతి, (రాజధాని వార్తలు):** తెలుగు జాతి గర్వించేలా రాజధాని అమరావతిని సీఎం చంద్రబాబు నిర్మిస్తున్నారని, 2028 ఆగస్టు నాటికి మొదటి విడత నిర్మాణాలు పూర్తి చేస్తామని రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్, ఎస్.సవిత తెలిపారు. అబద్ధపు పునాదులపై ఏర్పడిన వైసీపీ ఆనాడు అమరావతి గ్రాఫిక్స్ అని తప్పుడు ఆరోపణలు చేసి పబ్బం గడుపుకుందన్నారు. గ్రాఫిక్స్‌కు, వాస్తవాలకు జగన్ కు తేడా తెలియదా..? అని ప్రశ్నించారు. జగన్ విధ్వంసపు క్రెడిట్ ఎవ్వరికీ అక్కర్లేదని, తమ ప్రభుత్వానికి అభివృద్ధి అని స్పష్టం చేశారు. చదువు గురించి జగన్ ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదని, స్టాన్ ఫోర్డ్ యూనివర్శిటీలో చదువుకున్న మంత్రి నారా లోకేశ్ తో ఆయనకేంటి పోలికని ఎద్దేవా చేశారు. రాజధాని అమరావతి పనులను మంత్రులు అనగాని సత్యప్రసాద్, నారాయణ, ఎస్.సవిత మంగళవారం పరిశీలించారు. తొలుత మంత్రుల నివాసాలను తరవాత సచివాలయం, హెచ్ ఓడీ ఐకానిక్ టవర్లను, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల టవర్లను పరిశీలించారు. ఇప్పటికే పూర్తయిన మంత్రులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల నివాసాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలపై మంత్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తమను కలిసిన విలేకరులతో మాట్లాడారు. ముందుగా మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ, అబద్ధపు పునాదులపై ఏర్పడిన వైసీపీ అమరావతిలో గ్రాఫిక్స్ నిర్మాణాలంటూ తప్పుడు ప్రచారాలు చేసిందన్నారు. గ్రాఫిక్స్‌కు, వాస్తవాలకు జగన్ కు తేడా తెలియదా..? అని ప్రశ్నించారు. చదువు గురించి జగన్ ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదన్నారు. స్టాన్ ఫోర్డ్ యూనివర్శిటీలో చదువుకున్న ఉన్నత విద్యా వంతుడితో మంత్రి నారా లోకేశ్ తో ఆయనకు పోలికే లేదన్నారు. మంత్రి నారా లోకేశ్ ఎందుకు రాజీనామా చేయాలని వైసీపీనుద్దేశించి మంత్రి అనగాని ప్రశ్నించారు. విద్యా రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చినందుకా... రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులు తీసుకొస్తున్నందుకా..? అని నిలదీశారు. మెగా డీఎస్సీపై తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని మంత్రి అనగాని సత్యప్రసాద్ హితవు పలికారు.

**2028 నాటికి అమరావతి సిద్ధం : మంత్రి సవిత**

తెలుగుజాతి గర్వించేలా అమరావతి నిర్మాణాన్ని సీఎం చంద్రబాబు చేపట్టారని మంత్రి సవిత తెలిపారు. సచివాలయం, హెచ్ ఓడీ టవర్లతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల నివాసాలు అద్భుతం నిర్మిస్తున్నారన్నారు. ఇప్పటికే మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల నివాసాలు పూర్తయ్యాయని, ఈ నెల 15 తేదీన జీఏడీకి అప్పగించనున్నారని తెలిపారు. 2028 నాటికి సచివాలయం, హైకోర్టు, అసెంబ్లీ తదితర ఐకానిక్ భవనాల నిర్మాణాలను పూర్తి చేయబోతున్నామన్నారు. రాజధాని పనుల్లో ముఖ్యమైన రోడ్ల నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. ప్రజలకు అన్ని సేవలు ఒకేచోట లభించేలా సచివాలయం, హెచ్ ఓడీ కార్యాలయాలను నిర్మిస్తున్నామన్నారు. గతంలో హైటెక్ సిటీ సైబరాబాద్ ను నిర్మించిన సీఎం చంద్రబాబునాయుడు అమరావతిని కూడా పూర్తి చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని మంత్రి సవిత కొనియాడారు.

**జగన్ ది విధ్వంసం... మాది అభివృద్ధి...**

ప్రపంచం మెచ్చేలా గ్రీన్ ఫీల్డ్ రాజధానిని సీఎం చంద్రబాబు నిర్మిస్తుండడం చూసి జగన్ ఓర్వలేకపోతున్నారని మంత్రి సవిత మండిపడ్డారు. జగన్‌ది విధ్వంసం క్రెడిట్ అని, తమ ప్రభుత్వానికి అభివృద్ధి క్రెడిట్ అని అన్నారు. రప్పా రప్పా నరకడం, విధ్వంసం, దోపిడీ, అరాచకం ఇవి జగన్ క్రెడిట్ అని అన్నారు. ఆ క్రెడిట్ ను ఎవ్వరూ ఆశించరన్నారు. ప్రజలు ఛీ కొట్టడంతో ఇప్పుడు మావిగన్ అంటూ మరో డ్రామా ఆడుతున్నారన్నారు. మావిగన్ ఎక్కడుందో కూడా తెలియని అజ్ఞాని జగన్ అని విమర్శించారు. నిరసనల పేరుతో రాష్ట్రంలో జగన్, వైసీపీ నాయకులు విధ్వంసం సృష్టిస్తున్నారని మంత్రి సవిత మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ పోస్టులు వారంలోనే పూర్తి ఎంపిక - బాధ్యతాయుతంగా, పారదర్శకంగా సేవలు అందించాలి : అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్









**అనకాపల్లి, (రాజధాని వార్తలు):** అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకుల ఎంపిక ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ తెలిపారు. కేవలం ఒకే ఒక్క వారంలోనే ఈ నియామక ప్రక్రియను పూర్తి చేసి, ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ మాట్లాడుతూ గత నెల 20, 23 తేదీలలో నిర్వహించిన ఇంటర్వ్యూల ఆధారంగా ఎంపిక ప్రక్రియ పూర్తి చేసినట్లు తెలిపారు. అంగన్‌వాడీ కార్యకర్తలు మరియు అంగన్‌వాడీ సహాయకులు మొత్తం 170 మందికి నియామక పత్రాలు అందజేశారు. గ్రామీణ స్థాయిలో మాతాశిశు సంక్షేమానికి అంగన్‌వాడీ వ్యవస్థ అత్యంత కీలకమైనదని, ప్రభుత్వం అందించిన ఈ అవకాశాన్ని బాధ్యతాయుతంగా సద్వినియోగం చేసుకోవాలని ఆదేశించారు. మాతాశిశు సంక్షేమం మరియు గర్భిణి అయినప్పటి నుండి మాతృమూర్తులకు రక్తహీనత (అనీమియా) రాకుండా చూడటం, ఐదేళ్లలోపు పిల్లలకు సరైన పౌష్టికాహారం అందించడం అంగన్‌వాడీల ప్రాథమిక బాధ్యత అన్నారు. సెంటర్లకు వచ్చే పిల్లలకు నాణ్యమైన ఆహారంతో పాటు పూర్వ ప్రాథమిక విద్యను అందించాలని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖతో సమన్వయం చేసుకుంటూ పిల్లలు, గర్భిణులకు పోలియో, ధనుర్వాతం వంటి వ్యాధి నిరోధక టీకాలు సకాలంలో అందేలా కార్డ్ ఆధారిత రిజిస్ట్రేషన్ మరియు మానిటరింగ్ చేపట్టాలని చెప్పారు. బాల్య వివాహాలు 18 సంవత్సరాలలోపు బాలికలకు పెళ్లిళ్లు జరగకుండా క్షేత్రస్థాయిలో కఠినంగా పర్యవేక్షించాలని, పిల్లల విక్రయాలు లేదా అక్రమ దత్తతలకు తావులేకుండా చూసుకోవాలని, కేవలం ప్రభుత్వ నిబంధనల ప్రకారం చట్టబద్ధంగా మాత్రమే దత్తత ప్రక్రియలు జరిగేలా చూడాలన్నారు. ప్రభుత్వం అందించే మొబైల్ ఫోన్లలో సంబంధిత యాప్‌ల ద్వారా రోజువారీ హాజరు, బియ్యం/రేషన్ పంపిణీ మరియు సంపూర్ణ పోషణ అమలు వివరాలను ఎప్పటికప్పుడు పారదర్శకంగా నమోదు చేయాలని చెప్పారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని సూచించారు. ఉద్యోగం చాలా వేగంగా, సులభంగా వచ్చిందని నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని, స్థానిక ఒత్తిళ్లకు లేదా అవకతవకలకు తావులేకుండా, నిష్పాక్షికంగా ప్రజలకు సేవలు అందించాలని క్రమశిక్షణతో పనిచేసి జిల్లా పేరు నిలబెట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్, సీడీపీఓలు, ఇమ్యునైజేషన్ అధికారులు, సిబ్బంది మరియు నూతనంగా ఎంపికైన అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు పాల్గొన్నారు.

# చేసిన అభివృద్ధి, సంక్షేమంను ప్రజలకు వివరిద్దాం

**- 17వ డివిజన్ వడ్డిపాలెంలో 'రెండేళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమం' ఇంటింటి ప్రచారం - రెండేళ్లలో రూ.850 కోట్లతో అభివృద్ధి నెల్లూరు రూరల్ అభివృద్ధి : రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి**






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 17వ డివిజన్ వడ్డిపాలెంలో 'రెండేళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం' ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను దాదాపుగా అమలు చేసి, అభివృద్ధి–సంక్షేమ ఫలితాల తోనే ప్రజల ముందుకు వస్తున్నాము. రెండేళ్ల నమ్మకం–అభివృద్ధి, సంక్షేమం' ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. ఎన్నికల సమయంలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను విజయవంతంగా అమలు చేసి అన్ని వర్గాల ప్రజలకు మేలు చేశాము. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లులా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పాలన సాగుతుంది రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ సాబీర్ ఖాన్, డివిజన్ అధ్యక్షులు ఊటుకూరు దత్తాత్రేయ, తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏ ఒక్క ఎకరా ఎండిపోకుండా రైతాంగాన్ని ఆదుకుంటాం

**- కావలి కాలువ పరిధిలో ప్రణాళికాబద్ధంగా చివరి వరకు సాగునీరు అందించేలా నిర్ణయం - సైఫన్ పునర్నిర్మాణంతో పాటు కావలి కాలువ ఆధునికీకరణకు చర్యలు - కావలి, ఉదయగిరి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి, కాకర్ల సురేష్, కలెక్టర్ హిమాన్షు శుక్ల అధ్యక్షతన సమీక్ష**

**- కావలి కాలువపై వారాబందీ విధానాన్ని పకడ్బందీగా అమలు చేయాలి : కలెక్టర్**









**నెల్లూరు, (రాజధాని వార్తలు):** కావలి నియోజకవర్గంలో ఏ ఒక్క ఎకరా పంట కూడా ఎండిపోకుండా రైతులకు సాగునీరు అందిం చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధ్యక్షతన సోమవారం సాయంత్రం నిర్వహించిన సమీక్ష సమావేశంలో కావలి కాలువలో నీటి నిర్వహణ, 12వ కిలోమీటరు వద్ద దెబ్బ తిన్న సైఫన్, చివరి ఆయకట్టు వరకు సాగునీటి సరఫరాపై విస్తృతంగా చర్చించారు. ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, ఇరిగేషన్ అధికారులు, నీటి సంఘాల ప్రతినిధులు, రైతులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ అధికారులు, ప్రజాప్రతినిధులతో చర్చించి రైతులకు సమన్యాయం జరిగేలా కీలక నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. కావలి కాలువ పరిధిలోని ఇంజన్ మోటార్లు గల రైతులకు వారానికి మూడు రోజులు సాగునీరు అందించే విధంగా కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, మిగిలిన నాలుగు రోజుల్లో అనధి కార మోటార్లకు విద్యుత్ సరఫరా నిలిపివేసి కాలువ చివరి భాగంలోని రైతులకు కూడా సమానంగా నీరు అందేలా చర్యలు చేపడతామని చెప్పారు. కావలి చెరువును నింపడంతో పాటు చెరువు కింద ఆయకట్టు, ఎస్‌విపీఎం పరిధిలోని రైతులకు కూడా సాగునీరు అందేలా ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. రైతులు అపోహలకు గురికాకుండా పరస్పర సహకారంతో వ్యవహరిస్తే ఏ ఒక్క రైతుకూ నష్టం జరగకుండా ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుంటుందని పేర్కొన్నారు. సోమశిలలో నీటి లభ్యత ఉందని, శ్రీశైలం నుంచి కూడా నీటి ప్రవాహం కొనసాగుతోందని, త్వరలో మరింత నీరు చేరుతుందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ, కావలి కాలువ 12వ కిలోమీటరు వద్ద దెబ్బతిన్న సైఫన్‌ను స్వయంగా పరిశీలించామని, దీని కారణంగా చివరి ఆయకట్టు రైతులు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని తెలిపారు. అనధికార మోటార్లకు విద్యుత్ సరఫరా నిలిపివేసి చివరి వరకు సాగునీరు అందించేలా నిర్ణయం తీసుకు న్నామని చెప్పారు. నూతన సాంకేతిక పరిజ్ఞానంతో సైఫన్‌ను శాశ్వత ప్రాతిపదికన పునర్నిర్మించాలని అధికారులను ఆదేశిం చినట్లు తెలిపారు. కావలి కాలువలో దెబ్బతిన్న ఇతర నిర్మాణాలు, గేట్ల మరమ్మతులు కూడా వెంటనే చేపట్టాలని సూచించినట్లు చెప్పారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన ఇరిగేషన్ వ్యవస్థను ఆధునికీకరించి రైతులకు రెండు పంటలకు పుష్కలంగా సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ, కావలి కాలువ రైతాంగానికి సాగునీరు అందించేందుకు ప్రణాళికాబద్ధంగా నీటి నిర్వహణ చేపట్టాలని, ఈరోజు నుంచే వారాబందీ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇరిగేషన్, రెవెన్యూ, పోలీసు, విద్యుత్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని, నీటి విడుదల జరిగే నాలుగు రోజులపాటు కాలువపై ఉన్న మోటార్లకు విద్యుత్ సరఫరా నిలిపివేయాలని సూచించారు. సెప్టెంబర్ 15 వరకు ఏ కాలువకు ఎంత మేర నీటిని విడుదల చేయాలనే కార్యాచరణను సిద్ధం చేయాలని, ప్రతి రైతు ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు.

కావలి కాలువలోని సైఫన్‌తో పాటు దెబ్బతిన్న అన్ని నిర్మాణాల మరమ్మతులకు అవసరమైనంత నిధులు వెచ్చించేం దుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, టెండర్లు పిలిచి నీటి ప్రవాహం నిలిచిన వెంటనే పనులు ప్రారంభించి నవంబర్ 30లోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కాలువ ఆధునికీకరణతో పాటు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో సోమశిల ఎస్ఈ శ్రీరామ్ చంద్రమూర్తి, ఇరిగేషన్ ఎస్ఈ దేశ నాయక్, కందలేరు ఎస్ఈ సుబ్రహ్మణ్యం, ఎలక్ట్రికల్ ఎస్ఈ రాఘవేంద్ర, ఆత్మకూరు, కావలి ఆర్డీవోలు పావని, ఎలీషా, వివిధ శాఖల ఇంజినీరింగ్ అధికారులు, నీటి సంఘాల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీ స్కామ్‌పై లోకేష్ రాజీనామా చేయాలి


**- మాజీ మంత్రి కాకాణి, ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి**



**గూడూరు, (రాజధాని వార్తలు):** మెగా డీఎస్సీ స్కామ్‌కు నైతిక బాధ్యత వహిస్తూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తక్షణమే రాజీ నామా చేయాలని నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర రెడ్డిలు డిమాండ్ చేశారు. గూడూరులో వైఎస్ఆర్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త బూదూరు గురవయ్య ఆధ్వర్యంలో పివిఆర్ కళ్యాణ మండపంలో నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథులుగా పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం పార్టీ నాయకులు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నివాళులర్పించారు. సమావేశంలో ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ, మెగా డీఎస్సీ స్కామ్‌పై మంత్రి నారా లోకేష్ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేసే వరకు వైఎస్ ఆర్సీపీ ఉద్యమం కొనసాగుతుందని తెలిపారు. గూడూరు నియో జకవర్గ సమన్వయకర్తగా నియమించబడ్డ యువకుడు ఉత్సాహ వంతుడు బూదూరు గురవయ్యకు ప్రజలు, పార్టీ శ్రేణుల నుంచి విశేష ఆదరణ రావడం చూస్తే వైఎస్సార్సీపీ విజయం పై పూర్తి విశ్వాసం కలుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అవినీతి, అధికార దుర్వినియోగం పెరిగిందని విమర్శించారు. ఈ సమావేశానికి ముందు పట్టణంలో ర్యాలీ నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు తరలిరావడంతో పోలీ సులు అడ్డుకున్నారు విధించడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. గూడూరులో వైఎస్ఆర్సీపీ శాంతియుత ర్యాలీని పోలీసులు అడ్డు కోవడం ప్రజాస్వామ్య విరుద్ధమని, ప్రతిపక్షాలపై కక్ష సాధింపు చర్యలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. ప్రభుత్వం ఎన్ని కేసులు నమోదు చేసినా, ఎలాంటి నిర్బంధాలకు పాల్పడినా ప్రజా సమస్యలపై తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. అక్కడ నుండి ర్యాలీగా పార్టీ శ్రేణులతో కలిసి పివిఆర్ కళ్యాణ మండ పానికి చేరుకున్న మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిలకు నియోజకవర్గ సీనియర్ నాయ కులు ఎద్దల నరేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు క్రేన్ సాయం తో భారీ గజమాలను వేసి ఘన స్వాగతం పలికారు. వైఎస్సార్ విగ్రహానికి జ్యోతి ప్రజ్వలన గావించి నివాళులర్పించిన అనంత రం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కాకాణి మాట్లాడుతూ గూడూరులో యువకుడు ఉత్సాహ వంతుడైన, సామాన్య కార్యకర్తను వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి సమన్వయకర్తగా నియమిస్తే ఆయన ఆధ్వర్యంలో జరుగు తున్న సభను అడ్డుకునేందుకు పోలీసు ఉన్నతాధికారులు నుంచి ఆదేశాలు వచ్చినట్లు తెలుస్తుందన్నారు. జగన్ పేరు చెప్తేనే కూటమి ప్రభుత్వం నాయకులకు వణుకు పడుతుందని తోపాటు. కూటమి ప్రభుత్వంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆరో పించారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన ప్రభు త్వం తల్లికి వందనం కింద ప్రతి కుటుంబంలో ఎంతమంది ఉంటే అంతమందికి 15000 రూపాయలు ఇస్తానని చెప్పి ఇవ్వ కుండా తక్కువ మొత్తంలో ఇచ్చారని ఆ మొత్తం సొమ్ము ఎక్కడికె ళ్లిందని ప్రశ్నించారు. ప్రతిభ కల్గిన యువత పెద్ద ఎత్తున నష్టపోయిందని అందుకు నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో కార్యక్రమానికి అధ్యక్షత వహించిన గూడూరు పట్టణ అధ్య క్షులు బోమిడి శ్రీనివాసులు, గూడూరు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త బూదూరు గురవయ్య, సిఈసి సభ్యుడు ఎల్లసిరి గోపాల్ రెడ్డి, కొడవలూరు ధనుంజయ రెడ్డి, సీనియర్ నాయకులు ఎద్దల నరేంద్ర రెడ్డి, బత్తిని విజయ్ కుమార్, వెంకటగిరి నియో జకవర్గ పరిశీలకులు కోడూరు కల్పలత, నాయకులు నాశిన నాగులు, కోడూరు మీరారెడ్డి, మగ్దూంమొహిదీన్, కొండూరు సునీల్ కుమార్ రెడ్డి, నియోజకవర్గంలోని అన్ని మండలాల పార్టీ నాయకులు కార్యకర్తలు విద్యార్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి

**- వృద్ధులు, దివ్యాంగుల సమస్యలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించండి : జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా**



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** జిల్లాలోని సుదూర ప్రాంతాల నుంచి తమ సమస్యలు పరిష్కారమవుతాయనే ఆశతో వచ్చే అర్జీదారుల పట్ల అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి అర్జీదారుడు సంతృప్తి చెందే విధంగా నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాతో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, డీఆర్వో విజయకుమార్, డిప్యూటీ కలెక్టర్లు వంశీకృష్ణ, కేశవర్ధన రెడ్డి, మెప్మా పీడి కిరణ్ కుమార్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ డిప్యూటీ డైరెక్టర్ నాగశేఖర్ తదితరులు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ, ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి, పారదర్శకంగా విచారణ నిర్వహించి అర్జీదారుడు సంతృప్తి చెం దేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని ఆదేశిం చారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీ–ఓపెనింగ్‌కు ఆస్కారం లేకుండా నాణ్యతతో సమస్యలను పరిష్కరించాలని సూచించారు. వృద్ధులు, దివ్యాంగుల సమస్యలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి మానవతాదృక్పథంతో పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సిటిజన్ ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ కోడ్‌ను అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా ఫిర్యాదుల పరిష్కార కేంద్రాలు, పౌర సేవా కేంద్రాల్లో తప్పనిసరిగా ప్రదర్శించాలని సూచించారు. ఫిర్యాదుదారులు క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తమ సమస్యల పరిష్కారంపై ఫీడ్‌బ్యాక్ అందించేలా అవగాహన కల్పించాలని అధికారులకు సూచిం చారు. ప్రజల నుంచి అందే ఫీడ్‌బ్యాక్‌ను ఎప్పటికప్పుడు పరిశీ లించి సేవల నాణ్యతను మరింత మెరుగుపరిచే చర్యలు చేపట్టా లని ఆదేశించారు. ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన సేవలు అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ తెలిపారు. పీజీఆర్ఎస్‌కు వచ్చే అర్జీదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జిల్లా యంత్రాంగం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ప్రత్యేక క్యూ లైన్లు, తాగునీటి సదుపాయం, ఉచిత భోజన ఏర్పాట్లు కల్పించింది. రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు, అర్జీదారులకు అవసరమైన ప్రాథమిక వైద్య సేవలు అందుబా టులో ఉండేలా ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# "కాకాణిని కలుసుకున్న పర్వతరెడ్డి, కిలివేటి, బూదూరు



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, సాయిరాం నగర్‌లోని మాజీ మంత్రివర్యులు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు "డా" కాకాణి గోవర్ధన్ రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన శాసన మండల సభ్యులు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, సూళ్లూరుపేట మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య, గూడూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త బూదురు గురవయ్య, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యద్దల నరేంద్ర రెడ్డి, పలువురు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు. ఈ సందర్భంగా తాజా పరిస్థితులు, పార్టీ కార్యక్రమాలు, పలు అంశాలపై చర్చ.

# సంపాదకీయం

## కాలానికి కత్తిరింపులు.. యుగాలకు కుదింపులు!

వినటానికి ఇదంతా వింతగానూ అనిపించొచ్చు! కృతకంగానే కనిపించొచ్చు! కానీ ఈ కృతకత్వమే ఇప్పుడు మహాకార్యంలా సాగిపోతోంది. ఎన్సీఈఆర్టీ (నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రిసెర్చ్ అండ్ ట్రైనింగ్) పాఠ్యపుస్తకాల్లో ఈ కృత్రిమ కత్తిరింపులు సాగిపోతూనే ఉన్నాయి. మరోవంక నగరాల పేర్లూ మారిపోతున్నాయి. ఎందుకు ఇదంతా జరుగుతోందని ప్రశ్నించుకుంటే ఒక దృష్టి కనపడుతుంది. చరిత్ర గురించి ఒక అంచనా స్పష్టమవుతుంది. కాలాల కత్తిరింపులకూ యుగాల కుదింపులకూ మూలాలన్నీ ఇందులోనే ఉన్నాయి. క్రీస్తుశకం 1200లకు ముందు మనకంతా స్వర్ణయుగమేననీ ఆ తర్వాతే బానిస యుగం మొదలైందనే అంచనాతోనే పాఠ్యపుస్తకాల్లో ఈ మార్పులు జరుగుతున్నాయి. బానిసయుగం క్రీస్తుశకం 1200లోనే ఎందుకు ప్రారంభమైందన్న భావనకు అనూహ్యమైన కారణమేమీ లేదు. ముస్లిం సుల్తానుల పాలనతో (1206) బానిసయుగం మొదలైందనే ఆలోచనే దీని వెనుక ఉంది. ఈ బానిస యుగాన్ని ముస్లిం పాలనకే పరిమితం చేయలేదు. బ్రిటిషు పాలనకూ విస్తరించారు. కానీ ప్రధానంగా దాన్ని ముస్లిం నవాబులు, మొఘలు పాదుషాల పాలన చుట్టూ కేంద్రీకరించి, చరిత్ర పాఠాల్లో సంస్కరణలు మొదలుపెట్టారు. నవాబులు, పాదుషాల పాలనకు అధిక ప్రాధాన్యం ఇచ్చి మన చరిత్ర పాఠ్యపుస్తకాలను తయారుచేశారనీ.. అంటే బానిసయుగంపై అనుచితంగా దృష్టిపెట్టారనీ.. దీన్ని సవరించటమే తమ ఉద్దేశమని ఎన్సీఈఆర్టీ సమర్థించుకుంది. పాలకపార్టీ నేతలు కూడా దాన్నే పదేపదే చెప్పారు. మొత్తంమీద మన చరిత్రలో 700 సంవత్సరాల 'బానిసత్వం'పై 2014 తర్వాత చర్చ బాగా మొదలైంది. ప్రధాని మోదీ దీని గురించి పలుచోట్ల విపులంగా మాట్లాడారు. 'భారతదేశం సుమారు 700 సంవత్సరాలు బానిసత్వాన్ని అనుభవించింది. ఈ దీర్ఘకాల బానిసత్వం వల్ల మన ఆత్మవిశ్వాసం, మన సంస్కృతి, మన జాతీయ చైతన్యం దెబ్బతిన్నాయి. ఇప్పుడు ఆ బానిస మనస్తత్వం నుంచి పూర్తిగా బయటపడాలి. స్వతంత్ర భారతదేశం తన వారసత్వంపై గర్వపడుతూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి'. ఇవి ప్రధాని మోదీ అన్న మాటలు. ఇందులో 'మన ఆత్మవిశ్వాసం', 'మన సంస్కృతి', 'మన జాతీయ చైతన్యం' అన్న మూడు విషయాలు చాలా కీలకమైనవి. ఈ మూడు 700 సంవత్సరాల కాలంలో దారుణంగా దెబ్బతిన్నాయనటానికి చరిత్రలో మనకు ఆధారాలు దొరకవు. సంపద సృష్టించే శ్రామికవర్గాలు ఏ దశలోనూ ఆత్మవిశ్వాసాన్ని కోల్పోలేదు. రైతులు పంటలు పండిస్తూనే వచ్చారు. కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవటమూ మానలేదు. సంపదను పెంచటంలో అలసత్వాన్నీ ప్రదర్శించలేదు. పొగాకు, మిరపకాయ, మొక్కజొన్న, బంగాళాదుంప, టమాటా, బొప్పాయి, జీడిపప్పు, అనాసపండు, సీతాఫలం, పుచ్చకాయ, కర్బూజ, బాదం, పాలకూర, దానిమ్మ లాంటివన్నీ 'బానిసత్వ' కాలంలోనే విదేశాల నుంచి ఇక్కడకు వచ్చాయి. ఇవన్నీ రైతులు స్వీకరించి ఇక్కడ సాగుచేశారు. కొన్నిటిని విస్తృతంగానూ, కొన్నిటిని పరిమితంగానూ పండించారు. వస్త్రపరిశ్రమ అభివృద్ధికి విశేషంగా తోడ్పడిన చరఖా (స్పిన్నింగ్ వీల్), పత్తిని ఏకే విల్లు, తివాచీల అల్లిక, మెరుగుపూత పూసిన మట్టిపాత్రలు, బావుల నుంచి నీటిని తోడటాన్ని సులభతరం చేసిన పర్షియన్ చక్రం (ధుస్కీ), కాగితం తయారీ, తుపాకులు, ఫిరంగుల నిర్మాణం, కమానులు, గుమ్మటాలు నిర్మించే శిల్పచాతుర్యం, సున్నపు గారా (లైమ్ మోర్టార్), ముద్రణ యంత్రం, ఇనుము-ఉక్కు పరిశ్రమల్లో నాణ్యతా ప్రమాణాలు పెరగటం లాంటివన్నీ 'బానిసత్వ' యుగంలోనే దేశంలో ప్రవేశించి విశేషమార్పులకు దోహదం చేశాయి. వ్యవసాయం, చేతివృత్తులు, పరిశ్రమల తీరును తీవ్రంగా ప్రభావితం చేసిన ఆ కొత్త సాంకేతిక పరిజ్ఞానాలను ఆత్మవిశ్వాసం కోల్పోయిన ప్రజలు అంత తేలికగా అందుకోలేరు. ప్రయోగశీలతే ఆత్మవిశ్వాసంపై ఆధారపడి ఉంటుంది. పాలకులది ఇస్లాం మతం కాబట్టి, రాజకీయ కారణాలతో వారు కొన్నిచోట్ల గుళ్లుగోపురాలను ధ్వంసం చేసిన ఘటనలను దృష్టిలో పెట్టుకుని 700 సంవత్సరాల కాలాన్ని మన సంస్కృతి బాగా దెబ్బతిన్న యుగంగా భావించలేం. కులంపై ఆధారపడిన మన సామాజిక వ్యవస్థను ముస్లిం పాలకులు విచ్ఛిన్నం చేయలేదు. అలా విచ్ఛిన్నం చేయాల్సిన రాజకీయ అవసరం వాళ్లకి కనిపించలేదు. ఆ అవసరం ఉండి ఉంటే దాన్ని చేసి ఉండేవాళ్లేమో. ఏ యుగంలోనైనా రాజకీయ అవసరం దేన్నైయినా చేయిస్తుంది. కులవ్యవస్థ వల్ల పన్నులను రాబట్టడం సులభం అయింది. శిస్తులు, పన్నులు వసూలుచేసే జమీందార్లూ రైతు కులాల నుంచే వచ్చారు. వాళ్లకు తోడుగా ఉండే మజుందార్లు, మున్సీలు, కరణాలు, కులకర్ణీలు, దేశ్‌పాండేలు బ్రాహ్మణ కులాల నుంచే వచ్చారు. వీళ్లపైనే ఆధారపడి ముస్లిం పాలకులు అధికారాన్ని చలాయించారు. ఏ సంస్కృతీ మార్పుచెందకుండా ఉండదు. 700 ఏళ్లల్లో భారత్ అనేక సంస్కృతుల ప్రభావానికి లోనైంది. అన్యమతాల ప్రభావంతో సర్వం నాశనమైందనుకుంటే అంతా చీకటిగానే కన్పిస్తుంది. ఎంతో గొప్ప సాహిత్యాన్ని సృష్టించిన భక్తి ఉద్యమం ఆ 700 ఏళ్ల కాలంలోనే బలపడి ప్రజలపై విశేష ప్రభావాన్ని కలగచేసింది. బలవంతపు మతమార్పిడులు పెద్దఎత్తున జరిగి ఉంటే మన సమాజ ముఖచిత్రమే మారిపోయి ఉండేది. ఇక మధ్యయుగాల్లో జాతీయ చైతన్యం గురించి ఎక్కువగా చెప్పుకోటానికి ఉండదు. మనమందరం ఒక జాతికి చెందినవారమనే భావన మధ్యయుగాల్లో ఎక్కడా లేదు. ఇది భారతదేశానికే పరిమితమైంది కాదు. యూరపులోనూ ఆనాడు జాతీయ భావన లేదు. దేశమంతా అనేక రాజ్యాలుగా విడిపోయి ఉన్న కాలంలో మనమంతా భారతీయులమనే భావననే ఊహించలేం.

# అమలాపురం-చల్లపల్లి రోడ్డు విస్తరణకు చర్యలు

### - రహదారి ఇరువైపులా అభివృద్ధికి ఎమ్మెల్యే గ్రీన్ సిగ్నల్

### - ఆక్రమణల తొలగింపు, సర్వే ప్రక్రియ వేగవంతం



**అమలాపురం, (రాజధాని వార్తలు):** అమలాపురం-చల్లపల్లి రహదారి అభివృద్ధికి ఎమ్మెల్యే కార్యాచరణ చేపట్టారు. ఎర్ర వంతెన నుండి చల్లపల్లి కెనాల్ వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న కాలువ గట్ల అభివృద్ధికి, విస్తరణ పనులకు స్థానిక ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అభివృద్ధి పనుల్లో భాగంగా అమలాపురం, ఉప్పల గుప్తం మండలాల తహసీల్దార్లు వాసా దివాకర్, అశోక్‌లు జాయింట్ కలెక్టర్ నేతృత్వంలోని ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలు క్షేత్రస్థాయిలో సర్వే, మార్కింగ్ ప్రక్రియను ముమ్మరం చేశాయి. సోమవారం ఆయా ప్రాంతాలలో జరుగుతున్న పనులను ఎమ్మెల్యే ఆనందరావు, అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు పరిశీలించారు. కాలువ సరిహద్దులను పక్కాగా గుర్తించి, ఆక్రమణలను వేగవంతంగా తొలగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ వైఖమ్ దేవి పర్యవేక్షణలో రెవెన్యూ, నీటి పారుదల, సర్వే & ల్యాండ్ రికార్డ్స్, మున్సిపల్ శాఖలతో కూడిన 'స్పెషల్ టాస్క్ టీమ్' ఏర్పాటు చేసారు. ఎఫ్ఎంబీ స్కెచ్‌లు, రెవెన్యూ రికార్డుల ప్రకారం అమలాపురం ఎర్ర వంతెన నుండి చల్లపల్లి కాలువ వరకు కుడి, ఎడమ సరిహద్దులను కొలత లేసి, ఆక్రమణలను గుర్తించనున్నారు. ఈ ప్రక్రియను 30 రోజుల్లోగా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కాలువ గట్ల రక్షణ, ప్రభుత్వ భూముల పరిరక్షణ, భవిష్యత్తులో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారిక ఉత్తర్వులలో పేర్కొన్నారు. రెవిన్యూ రికార్ధుల ప్రకారం కొన్ని చోట్ల 200 అడుగులు, కొన్ని చోట్ల 140 అడుగులు ఉన్నట్లుగా గుర్తించారు. రెండు వైపుల 30 అడుగుల వంతున బఫర్ జోన్‌కు అధికారులు మార్కింగ్ చేయనున్నారు. అవసరం మేరకు మాత్రమే భూమి తీసుకుని బఫర్ జోన్ ఆయా స్థల యజమానులుకు వదలి వేస్తామని ఎమ్మెల్యే ఆనందరావు తెలిపారు. అమలాపురం-చల్లపల్లి రహదారి అభివృద్ధితో రవాణా, గమ్యం వేగవంతమవుతుందని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


# ఖరీఫ్ పంటకు "పంట విరామం" ప్రకటించిన తాడికోన రైతులు

### - అందుకు గల కారణాలను తెలుపుతూ పంట పొలాల వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి రైతులు



**అల్లవరం, (రాజధాని వార్తలు):** పంట పొలాలలోని ముంపు నీరు దిగే పీకలేరు డ్రైన్ ఆక్రమణలకు గురి కావడంతో మురుగునీరు దిగే అవకాశం లేక ఆక్వా చెరువులలోని ఉప్పునీరు పంట పొలాలలోనికి ఊరి దిగుబడి రాక తీవ్ర నష్టాలు పాలవుతున్న కారణంగా తాము ఖరీఫ్ పంటకు విరామం ప్రకటిస్తున్నామంటూ రైతులు పంట విరామం ప్రకటించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం తాడికోన గ్రామ రైతులు సమీపంలోని ఆక్వా చెరువులలోని ఉప్పునీరు పంట పొలాలలోనికి చేరటం ఆ ఉప్పు నీరు దిగే పీకలేరు డ్రైన్ పూర్తిగా ఆక్రమణలకు గురి కావడంతో తాము ఖరీఫ్ పంట సాగు చేయలేమని పంట విరామం ప్రకటిస్తున్నామంటూ రైతులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు స్థానికంగా కలవరం రేపుతున్నాయి. పీకలేరు డ్రైన్‌ను ఆనుకొని ఉన్న సుమారు 150 ఎకరాలకు చెందిన రైతులు ఖరీఫ్ పంట విరామం ప్రకటించారు. గతంలో పీకలేరు డ్రైన్ ఆక్రమణలకు గురి అయిందని పంట చేలలోనే ముంపు నీరు దిగక అలాగే ఆక్వా చెరువులలోని ఉప్పునీరు పంట పొలాలకు చేరి దిగుబడి రాక తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైన్‌ను తవ్వాలని రైతులు ఫిర్యాదు చేయగా అధికారులు రెండుసార్లు డ్రైన్‌ను సర్వే చేసేందుకు వచ్చినప్పటికీ ఆక్వా రైతులు అడ్డుకోవడంతో వెను తిరగాల్సి వచ్చింది. అలాగే డ్రైన్‌లోని పూడిక తీసేందుకు రెండుసార్లు ప్రయత్నించిన ప్పటికీ అక్వా రైతుల అడ్డుకోవడంతో డ్రైన్ పూర్తిగా మూసుకుపోయింది. దీంతో రైతులు చేసేదిలేక అధికారుల చుట్టూ తిరగలేక పంట విరామం ప్రకటించారు. అల్లవరం మండల పరిధిలోని పలు ప్రాంతాలలో ముంపు నీరు దిగే డ్రైన్‌లు ఆక్రమణలకు గురికావడం, పూడుకు పోవడంతో ఖరీఫ్ పంట సాగు చేయలేక పంట చేలన బీడు భూములుగా వదిలేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అధికా రులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పీకలేరు డ్రైన్ ఆక్రమణలను తొలగించి రైతులకు అండగా నిలవాలని రైతులు స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# సమస్యలు లేని వార్డులు లక్ష్యం : ఎమ్మెల్యే



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** వార్డుల్లో ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి భరోసానిస్తూ పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. సామర్లకోట పట్టణంలోని 27వ వార్డులో సోమవారం ఇంటింటి తెలుగుదేశం కార్యక్రమాన్ని పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. దీనిలో పాల్గొన్న ఎమ్మెల్యే చినరాజప్ప మాట్లాడుతూ సమస్యలు లేని వార్డులను నిర్మించేందుకుగాను కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఇంటింటి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సమస్యలు ఏ స్థాయిలో ఉన్న వాటిని తమ దృష్టికి తీసుకువస్తే వాటిని ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించే దిశగా తక్షణ చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. వార్డులో ఉన్న కూటమి నాయకులు మీ మధ్యకు వచ్చినప్పుడు ప్రజలు వారిని కలిసి సమస్యలపై తెలపాల న్నారు. అలా తెలిపిన సమస్యలని సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడం ఉన్నట్టు చెప్పారు. అలాగే కూటమి ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, సూపర్ సిక్స్ హామీల అమలును ప్రజలకు వివరిస్తూ రానున్న కాలంలో ప్రభుత్వం చేపట్టే సంక్షేమ కార్యక్రమాలు, గత రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధిని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు. కరపత్రాలు పంచి ప్రజలను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బడుగు శ్రీకాంత్, కంటే జగదీష్ మోహన్, యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, బలుసు వాసు, వల్లూరి దొరబాబు, సరోజ వాసు, అత్తిలి కృష్ణ, మడగల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దాపురంలో "మీడియేషన్ స్టాల్"

**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** వివాదాల సత్వర పరిష్కారానికి "మీడియేషన్ స్టాల్స్" ఏర్పాటు చేస్తున్నట్లు పెద్దాపురం ఏడవ అదనపు జిల్లా జడ్జి ఎన్ సరస్వతి అన్నారు. మధ్యవర్తిత్వం 3.0 ను ఉద్దేశించి జరుగే వారం రోజుల కార్యక్రమాలలో భాగంగా సోమవారం పెద్దాపురం కోర్టు ఆవరణలో "మిడియేషన్ స్టాల్"ను జడ్జి సరస్వతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ "మిడియేషన్ స్టాల్" ఒక మీడియేటర్, ఒక పారా లీగల్ వాలంటీర్‌లతో ప్రతిరోజు నిర్వహించ బడుతుందన్నారు. కక్షిదారులు వారికి మిడియేషన్ గురించి ఎటువంటి వివరాలు కావాలసినను ఈ స్టాల్‌ను సంప్రదించవచ్చునన్నారు. అంతేకాకుండా ప్రత్యామ్నాయ వివాద పరిష్కార మార్గాలలో ఈ మధ్యవర్తిత్వం అనేది ప్రధానమైనదని, దీని ద్వారా వివాదం పరిష్కరించుకోవడం వలన సమయం ఆదా, తక్కువ ఖర్చు, సామరస్యత, గోప్యం, అనుకూలత వంటి అనేక ప్రయోజనాలు చేకూరుతాయన్నారు. కావున కక్షిదారులు అందరూ ఈ మధ్యవర్తిత్వాన్ని



సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 7వ అదనపు జిల్లా జడ్జి, సీనియర్ సివిల్ జడ్జి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్, సభ్యులు, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# డీఎస్సీ రద్దు కోరుతూ గోడపత్రిక విడుదల




**సామర్లకోట, (రాజధాని వార్తలు):** కూటమి ప్రభుత్వం నిర్వహించిన డిఎస్సీని రద్దు చేసి దర్యాప్తు జరపాలని వైసీపీ పెద్దాపురం ఇన్చార్జ్ దవులూరి దొరబాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం టౌన్ హాల్లో నిర్వహించిన పార్టీ ముఖ్య నేతల సమావేశంలో ఆయన "పోరు" గోడ పత్రికలను ఆవిష్కరించారు. దీనిపై ప్రభుత్వం తక్షణమే స్పం దించాలని ఆయన కోరారు. దీనికి బేస్ అరతగా మంత్రి లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ఊబా జాన్ మోజేష్, ఆవ లక్ష్మీనారాయణ, బాగా సురేష్ కుమార్, నెక్కంటి సాయి ప్రసాద్, సేపేని సురేశ్, కరణం భాను, కరణం రాజకుమార్, అధిక సంఖ్యలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా విద్యా శాఖాధికారిగా డాక్టర్ మహబూబ్ బాషా



**అమలాపురం, (రాజధాని వార్తలు):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా విద్యాశాఖాధికారిగా డాక్టర్ షేక్ మహబూబ్ బాషా నియమితులయ్యారు. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ తమీమ్ అన్సారియా సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. డీఈవోగా నియమితులైన బాషా కాకినాడ ఇన్సపెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఇప్పటివరకు జిల్లా డీఈవోగా బాధ్యతలు చేపట్టిన పి.నాగేశ్వరరావు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఏడీ-1గా బాధ్యతలు నిర్వర్తించనున్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించే ముందు డీఈవో బాషా జిల్లా కలెక్టర్ డాక్టర్ మహేష్‌కుమార్ వివరాలను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా డీఈవో బాషా మాట్లాడుతూ విద్యాపరంగా జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యాపరమైన కార్యక్రమాల అమల్లో జిల్లాను ముందంజలో ఉంచేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# శాకంబరి దేవిగా పర్వతవర్ధిని అమ్మవారు



**కరప, (రాజధాని వార్తలు):** మండల కేంద్రం కరపలో శ్రీ పర్వతవర్ధిని సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని సోమవారం అమ్మవారిని శాకంబరి దేవిగా అత్యంత వైభవంగా అలంకరించారు. పచ్చని ఆకుకూరలు, వివిధ రకాల కాయగూరలు, పండ్లతో చేసిన ఈ విశిష్ట అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. గుమ్మడికాయ, దోసకాయ, బెండకాయ, దొండకాయ, కాకరకాయ, చిక్కుడు, మునగకాయ, సొరకాయ, బీరకాయ, బంగాళాదుంప, క్యాప్సికమ్, బీన్స్, క్యారెట్, అరటిపండ్లు తదితర వ్యవసాయ ఉత్పత్తులతో అమ్మవారిని సుందరంగా అలంకరించారు. పుష్పాలు, పచ్చని ఆకు కూరలు, పండ్లతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుని భక్తిరస వాతావరణాన్ని నెలకొల్పింది. శాకంబరి అలంకరణను తిలకించేందుకు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలి వచ్చారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆషాఢ మాసంలో శాకంబరి దేవి అలంకరణకు విశిష్టమైన ఆధ్యాత్మిక ప్రాధాన్యం ఉందని, ప్రకృతి సంపద, పంటల సమృద్ధి, ప్రజల సుఖశాంతుల కోసం ఈ అలంకరణ నిర్వహించడం ఆనవాయితీ అని ఆలయ అర్చకులు తెలిపారు.

# కొరియన్ కనకరాజు.. గ్యాప్ ఇవ్వట్లేదుగా..




హారర్ కామెడీ జానర్‌లో వస్తున్న 'కొరియన్ కనకరాజు' మూవీ టీమ్ ప్రమోషన్స్ విషయంలో ఎక్కడా గ్యాప్ ఇవ్వడం లేదు. సినిమా కాన్సెప్ట్‌కు తగ్గట్టుగానే ప్రమోషనల్ వీడియోలను కూడా చాలా క్రియేటివ్‌గా డిజైన్ చేసి ప్రేక్షకుల్లో ఆసక్తి పెంచుతున్నారు. రీసెంట్‌గా ఈ టీమ్ వదిలిన ఒక ఫన్నీ వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది. అందులో వరుణ్ తేజ్, హీరోయిన్ రితికా నాయక్, కమెడియన్ సత్య కలిసి చేసిన అల్లరి నెటిజన్లను బాగా ఆకట్టుకుంటోంది. లేటెస్ట్‌గా విడుదలైన ఈ ప్రమోషనల్ వీడియోలో, ఆగస్టు 7న రాబోతున్న సినిమాను ఎలా అనౌన్స్ చేయాలనే దానిపై ముగ్గురూ కలిసి చేసే కామెడీ చాలా నాచురల్‌గా ఉంది. వరుణ్ తేజ్, రితికా, సత్య ముగ్గురూ విభిన్న ఎక్స్‌ప్రెషన్స్‌తో "కొరియన్ కనకరాజు ఆగస్టు 7న వస్తున్నాడు" అనే డైలాగ్‌ను చెప్పేందుకు పడిన పాట్లు ఈ వీడియోలో హైలైట్‌గా నిలిచాయి. యాంగ్రీ, సాడ్, డిస్‌గస్టింగ్, హ్యాపీ, ఫ్లర్టీ ఇలా రకరకాల ఎమోషన్స్‌తో వాళ్ళు ఈ డైలాగ్ చెబుతుంటే, చూసేవాళ్లకు మంచి ఫన్ జనరేట్ అయింది. ముఖ్యంగా ఈ వీడియోలో కమెడియన్ సత్య తన మార్క్ టైమింగ్‌తో సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్‌గా మారాడు. వరుణ్ తేజ్ ఫ్లర్టీ మూడ్‌లో అనౌన్స్‌మెంట్ ఇస్తే, "అలా చెప్తే ఎవరు వస్తారురా?" అని సెటైర్ వేయడం హైలెట్. ఆ వెంటనే సత్య కూడా ఫ్లర్టీగా ఎక్స్‌ప్రెషన్ ఇస్తే, వరుణ్ దాన్ని చూసి నవ్వుకోవడం, ఇలా ఈ కాంబో మధ్య జరిగిన చిన్న చిన్న కౌంటర్లు వీడియోకు మంచి హ్యూమర్ టచ్ ఇచ్చాయి. ప్రమోషన్స్‌లోనే ఈ రేంజ్ కామెడీ ఉంటే, సినిమాలో వరుణ్, సత్యల మధ్య ఉండే ట్రాక్ ఇంకెంత ఫన్ క్రియేట్ చేస్తుందో అని ఆడియన్స్‌లో క్యూరియాసిటీ పెరుగుతోంది.

ఇక కంటెంట్ మీదే కాకుండా, ప్రేక్షకులతో కనెక్ట్ అయ్యే విధానంలో కూడా దర్శకుడు మేర్లపాక గాంధీ తన మార్క్ చూపిస్తున్నారు. పెద్దపెద్ద ఈవెంట్లు, హడావుడి లేకుండా, సింపుల్ అండ్ స్వీట్ వీడియోలతో సినిమా థీమ్‌ను జనాల్లోకి తీసుకెళ్లే ఈ స్ట్రాటజీ బాగా వర్కౌట్ అవుతోంది. హీరోయిన్ రితికా నాయక్ కూడా తన ఎక్స్‌ప్రెషన్స్‌తో ఈ వీడియోలో ఆకట్టుకుంది. ఇక విడుదల లకు కేవలం మూడు రోజులు మాత్రమే ఉండటంతో, ఈ వీడియో సినిమాకు కరెక్ట్ టైమ్‌లో మంచి ప్రమోషనల్ బూస్ట్ ఇచ్చింది. ఆగస్టు 7న థియేటర్లలో ఈ 'కొరియన్ కనకరాజు' ప్రేక్షకులను ఏ స్థాయిలో నవ్విస్తాడో, హారర్ ఎలిమెంట్స్‌తో ఎంతలా భయపెడతాడో వేచి చూడాలి.

# హిట్ మెషిన్ ప్రయోగాలు..ప్రాజెక్టులు!



అనీల్ రావిపూడి వరుస విజయాలతో దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. కెరీర్ ఆరంభం నుంచి ఇప్పటివరకూ అతడు పట్టిందల్లా బంగారమే అయింది. దీంతో హీరోల పాలిట అనీల్ బంగారు బాతులా మారిపోయారు. హీరోలంతా ఇప్పుడు అతడి కోసం క్యూ కడుతున్నారంటే అతిశయోక్తి కాదు. అయితే ఇప్పటి వరకు ప్రేక్షకులకు ఫుల్ లెంగ్త్ ఎంటర్‌టైనర్‌లను అందిస్తూ హిట్ మెషిన్‌గా పేరు తెచ్చుకున్న అనీల్ ఇప్పుడు శైలిని మార్చుకుంటూ సరికొత్త ప్రయోగాలకు సిద్ధమవుతున్నారు. కమర్షియల్ చిత్రాలకే పరిమితం కాకుండా విభిన్నమైన జోనర్లలో సినిమాలను తెరకెక్కించేందుకు ప్రణాళికలు రచిస్తున్నారు. ప్రస్తుతం అనిల్ రావిపూడి టాలీవుడ్ విక్టరీ వెంకటేష్-నందమూరి కళ్యాణ్‌రామ్ కాంబినేషన్లలో ఓ సినిమా తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ చిత్రం ద్వారా మరోసారి తన మార్క్ కామెడీతో పాటు కుటుంబ ప్రేక్షకులను అలరించనున్నాడు. ఈ కథ పెద్దగా కొత్తగా ఏమీ ఉండదు. రొటీన్‌గా కనిపించినా? అందులో అనీల్ మార్క్ మ్యజాక్ ఉంటుంది. అందులో ఎలాంటి సందేహం లేదు. ఈ ప్రాజెక్ట్ పూర్తికాగానే అనీల్ తదుపరి చేయబోయే సినిమాలపై ఇండస్ట్రీలో అంచనాలు మొదలవుతున్నాయి. ఎప్పుడూ ఒకే జోనర్‌లో కాకుండా కంఫర్ట్ జోన్ నుండి పూర్తిగా బయటపడాలని అనిల్ రావిపూడి నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే తెలుగు తెరపై వినూత్నమైన యానిమేషన్ సినిమాను తెరకెక్కించడానికి సన్నాహాలు చేస్తున్నారు. సాంకేతికంగా అత్యున్నత ప్రమాణాలతో రానున్న యానిమేషన్ ప్రాజెక్ట్ టాలీవుడ్‌లో ఓ కొత్త ట్రెండ్‌కు శ్రీకారం చుట్టే అవకాశం ఉందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఈ యానిమేషన్ ప్రయత్నం తర్వాత నందమూరి బాలకృష్ణ ..అక్కినేని నాగార్జున వంటి అగ్ర హీరోలతో సినిమాలు చేయడానికి రంగం సిద్ధం చేసుకుంటున్నట్లు సమాచారం. అయితే ఈ రెండు సినిమా కథలు మాత్రం రెగ్యులర్ చిత్రాలకు భిన్నంగా ఉంటాయనే లీక్ అందింది. రొటీన్ అంశాన్ని పక్కన బెట్టి ఓ కొత్త పాయింట్‌తోనే నాగ్, బాలయ్యలతో సినిమాలు చేస్తారని అంటున్నారు. ఈ విషయంపై ఇప్పటికే ఇద్దరు హీరోలతో అనీల్ డిస్కషన్ చేసినట్లు..వారు కూడా సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. బాలయ్యతో ఇప్పటికే భగవంత్ కేసరి కోసం పని చేసారు కాబట్టి అతడితో ప్రయోగం పెద్ద విషయం కాదు. నాగార్జున ఆ ఛాన్స్ తీసుకుంటారా? అన్న సందేహం ఉంది. ఎందుకంటే నాగార్జునకు ప్రయోగాలు పెద్దగా కలిసి రావడం లేదు. ఫ్యామిలీ జోనర్లు ఇచ్చిన విజయాలు ప్రయోగాలు ఇవ్వడం లేదు. అందులోనూ అనీల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్లకు స్పెషలిస్ట్. అలాంటి దర్శకుడితో నాగ్ ప్రయోగాలు చేసే అవకాశాలు చాలా తక్కువనే తెలుస్తోంది. మరి ఇందులో నిజా నిజాలు తేలాల్సి ఉంది. ఇదే నిజమైతే? కెరీర్ పరంగా వరుస విజయాలు అందుకుంటున్న తరుణంలో అనిల్ రావిపూడి ప్రయోగాత్మక మార్గాన్ని ఎంచుకోవడం అభినందనీయం. ఒకవైపు కమర్షియల్ మాస్ చిత్రాలు చేస్తూనే, మరోవైపు యానిమేషన్ వంటి విభిన్న జోనర్లలో సత్తా చాటాలని చూస్తుండటం ఆయనలోని వైవిధ్యాన్ని చాటుతోంది. దర్శకుడిగా అనీల్ పరిధిని మరింత విస్తృతం చేసుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఎలాంటి ఫలితాలు ఇస్తాయో చూడాలి.

# పోలీస్ సినిమాలకు కొత్త నిర్వచనం ఇవ్వనున్న స్పిరిట్.. నిర్మాత కామెంట్స్‌తో పెరిగిన అంచనాలు



సందీప్ రెడ్డి వంగా సినిమాల గురించి మాట్లాడేటప్పుడు ఎక్కువగా డిస్కషన్స్ లోకి వచ్చేది ఆయన కథ చెప్పే తీరు. జానర్ ఏదైనా సరే, దానికి తనదైన ఇంటెన్సిటీ, ఎమోషనల్ లేయర్లు, క్యారెక్టర్ డ్రివెన్ నెరేటివ్ జోడించి కొత్త అనుభూతిగా మార్చడం ఆయన స్టైల్. ఇప్పుడదే డిస్కషన్ ప్రభాస్ నటిస్తున్న స్పిరిట్ సినిమా చుట్టూ మొదలైంది. సినిమా నిర్మాత భూషణ్ కుమార్ చేసిన తాజా కామెంట్స్ ఈ సినిమాపై అంచనాలను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లాయి. తాను ఇప్పటికే స్పిరిట్ మూవీలోని కొన్ని సీన్స్ చూశానని, అవి ఫ్యాబులెస్‌గా ఉన్నాయని చెప్పడం గమనార్హం. అంతేకాదు, ఇదొక కాప్ స్టోరీ అయినప్పటికీ ఆడియన్స్ ఇప్పటివరకు చూడని విధంగా ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు. సాధారణంగా షూటింగ్ మధ్యలో నిర్మాతలు ఇలాంటి కామెంట్స్ చేయడం చాలా అరుదు. అందుకే ఈ కామెంట్స్‌ను కేవలం ప్రమోషనల్ బిల్డప్‌గా కాకుండా, సినిమాపై తనకున్న కాన్ఫిడెన్స్‌గా కూడా చూస్తున్నారు. ఇక సందీప్ రెడ్డి వంగా కెరీర్‌ను పరిశీలిస్తే, ఆయన ప్రతి సినిమాలోనూ జానర్‌ను తనదైన విధంగా రీడిఫైన్ చేసినట్లు కనిపిస్తుంది. అర్జున్ రెడ్డిలో ప్రేమకథను రా ఎమోషన్స్‌తో చూపించారు. కబీర్ సింగ్‌లో రీమేక్ అయినప్పటికీ కథన శైలిని మరింత కమర్షియల్‌గా విస్తరించారు. ఇక యానిమల్‌లో ఫ్యామిలీ డ్రామా, క్రైమ్, సైకాలజికల్ కాన్ఫ్లిక్ట్‌లను కలిపి ఒక కొత్త ఫార్మాట్‌ను సృష్టించారు. ఇప్పుడు స్పిరిట్‌తో పోలీస్ డ్రామాను కూడా అదే స్థాయిలో రీఇన్వెంట్ చేసే ప్రయత్నం చేస్తున్నారనే సంకేతాలు కనిపిస్తున్నాయి. నిర్మాత చెప్పిన దాని ప్రకారం, ఇది కేవలం యాక్షన్ సీక్వెన్సులు లేదా స్టైలిష్ మేకింగ్ గురించే కాకుండా, ఒక పోలీస్ క్యారెక్టర్‌ను పూర్తిగా భిన్నమైన మానసిక, ఎమోషనల్ యాంగిల్‌లో చూపించే అవకాశం ఉందనే డిస్కషన్ ఇండస్ట్రీలో వినిపిస్తోంది. మరోవైపు, షూటింగ్ దశలోనే వచ్చిన ఈ పాజిటివ్ ఇన్‌సైడ్ రియాక్షన్ స్పిరిట్‌కు తొలి స్ట్రాంగ్ సిగ్నల్‌గా భావిస్తున్నారు. ప్రభాస్ స్టార్ ఇమేజ్, వంగా డైరెక్షన్, పాన్ ఇండియా స్కేల్ ఇప్పటికే సినిమాపై భారీ అంచనాల్ని పెంచాయి. ఇప్పుడు నిర్మాత స్థాయిలో వచ్చిన ఈ కాన్ఫిడెంట్ కామెంట్స్ ఆ అంచనాలను మరింత పెంచాయి. మరి స్పిరిట్ నిజంగా పోలీస్ డ్రామాకు కొత్త నిర్వచనం ఇస్తుందా? అనే ప్రశ్నకు సమాధానం తెలియాలంటే రిలీజ్ వరకు ఆగాల్సిందే.


# మనోజ్ సినిమాలో కోలీవుడ్ స్టార్?



మంచు మనోజ్ హీరోగా రూపొందుతున్న వడ్డీ కాసుల వాడ సినిమాపై మరో ఆసక్తికరమైన ప్రచారం ఇండస్ట్రీ వర్గాల్లో వినిపిస్తోంది. ఈ సినిమాలో ప్రముఖ కోలీవుడ్ నటుడు రవి మోహన్ స్పెషల్ రోల్‌లో కనిపించనున్నారని వార్తలొస్తున్నాయి. సినిమాలో ఆయన పాత్ర చాలా కీలకంగా ఉంటుందని, ఆ పాత్రే శ్రీ వెంకటేశ్వర స్వామి పాత్ర అని తెలుస్తోంది. టైటిల్‌ను చూస్తేనే సినిమా కథ మొత్తం ఈ పాత్ర చుట్టూనే తిరుగుతుందని, రవి మోహన్‌కు ఈ సినిమాలో కీలక పాత్ర దక్కిందని అర్థమవుతుంది. ఈ కథ ప్రధానంగా సామాన్యుడి ఆర్థిక కష్టాలు, అప్పులు, వడ్డీ వ్యవస్థ, జీవన పోరాటం వంటి అంశాల చుట్టూ తిరుగుతుందని ఇప్పటికే తెలిసింది. ఈ నేపథ్యంలో ఆధ్యాత్మిక భావనను కథతో ముడిపెట్టే ప్రయత్నంలో భాగంగానే వెంకటేశ్వర స్వామి పాత్రను రూపొందించినట్లు ప్రచారం జరుగుతోంది. ఇది సాధారణ క్యామియో కాకుండా, కథలో ఎమోషనల్‌గా ఇంపాక్ట్ చూపే సన్నివేశాలుంటాయని ఇండస్ట్రీ వర్గాలు చెప్తున్నాయి. రవి మోహన్ గతంలో కూడా భిన్నమైన పాత్రలను ఎంచుకుంటూ నటుడిగా తన ప్రత్యేకతను చాటుకున్నారు. అందుకే ఈ పాత్రకు ఆయనను ఎంపిక చేసినట్లయితే, అది సినిమాకు అడిషనల్ ఎట్రాక్షన్ గా మారే అవకాశముందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. ముఖ్యంగా తెలుగు, తమిళ మార్కెట్లలో ఈ కాంబినేషన్‌కు మంచి క్రేజ్ ఏర్పడే అవకాశం ఉంది. ఈ సినిమాకు తేజ్ ఉప్పలపాటి దర్శకత్వం వహిస్తుండగా, ఎకే ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో అనిల్ సుంకర నిర్మిస్తున్నారు. మంచు మనోజ్ కామెడీ టైమింగ్, ఎమోషనల్ పెర్ఫార్మెన్స్‌కు తగ్గట్టుగా ఈ కథను రూపొందించారని యూనిట్ వర్గాలు చెబుతున్నాయి. టైటిల్ అనౌన్స్‌మెంట్ వీడియోకు వచ్చిన రెస్పాన్స్‌తో ఇప్పటికే సినిమాపై ఆసక్తి పెరగ్గా, రవి మోహన్ శ్రీ వెంకటేశ్వర స్వామి పాత్రలో నటిస్తున్నారనే విషయంపై చిత్ర యూనిట్ నుంచి అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రావాల్సి ఉంది. ఒకవేళ ఈ ప్రచారం నిజమైతే, వడ్డీ కాసులవాడలో ఇది మోస్ట్ సర్‌ప్రైజ్ ఎలిమెంట్‌గా మారే అవకాశం కనిపిస్తోంది.

# మాస్టర్ సి.వి.వి: కుంభయుగ చైతన్య ప్రదాత - నవ్యయోగ మార్గదర్శి

## - పరమ గురువు మాస్టర్ సివివి జయంతి సందర్భంగా ప్రత్యేక కథనం



**విజయనగరం, (రాజధాని వార్తలు):** భారతీయ ఆధ్యాత్మిక గగన తలంలో అసంఖ్యాకమైన యోగులు, తపస్వులు, సిద్ధపురుషులు ఉద్భవించారు. అయితే, సంప్రదాయ యోగ పద్ధతులకు భిన్నంగా, మానవ భౌతిక దేహాన్ని దివ్యమైన శక్తి కేంద్రంగా మలచాలని సంకల్పించిన మహోన్నత ఆధ్యాత్మిక తేజోమూర్తి, నవయుగ వైతాళికులు మాస్టర్ సి.వి.వి. అనాదిగా వస్తున్న బ్రహ్మవిద్యకు నూతన భాష్యాన్ని చెబుతూ, కాలగర్భంలో దాగి ఉన్న విశ్వ రహస్యాలను ఛేదించి, మానవాళికి అపురూపమైన యోగ సంపదను ప్రసాదించిన కరుణామయులు ఆయన. పరమశివుని దక్షిణామూర్తి తత్వాన్ని, శ్రీ దత్తాత్రేయుని గురుతత్వాన్ని పుణికిపుచ్చుకున్న అపురూప యోగీశ్వరులు మాస్టర్ సి.వి.వి. ఆయన 1868 ఆగష్టు 4వ తేదీన తమిళనాడులోని చారిత్రక ఆధ్యాత్మిక నగరి 'కుంభకోణం'లో ఒక సుసంపన్నమైన నియోగి బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. ఆయన మహా అన్వేషకుడు. వేదాలు, ఉపనిషత్తులు, థియోసాఫికల్ గ్రంథాలను లోతుగా అధ్యయనం చేసి, కేవలం గ్రంథ పఠనంతో సరిపెట్టుకోకుండా సత్యాన్వేషణ కోసం స్వీయ సాధన ప్రారంభించిన నిత్య సాధకుడు. మాస్టర్ సి.వి.వి గారి జీవితంలో 1910వ సంవత్సరం ఒక సువర్ణాధ్యాయం. ఆ సంవత్సరంలోనే 'హేలీ తోకచుక్క' భూమికి అత్యంత సమీపంగా వచ్చింది. ఆ ఖగోళ పరిణామం ద్వారా భూమండలానికి ఒక అపూర్వమైన, దివ్యమైన నూతన ప్రాణశక్తి ప్రసరించింది. విశ్వాంతరాళాల నుండి దూసుకువచ్చిన ఆ అనంతమైన చైతన్య ప్రవంతిని తన స్వచ్ఛమైన భౌతిక దేహంలోకి ఆవాహన చేసుకున్న అసాధారణ శక్తిసంపన్నులు మాస్టర్ గారు. ఆ నూతన శక్తిని స్వీకరించిన అనంతరం, ఆయన దేహంలో అత్యద్భుతమైన మార్పులు సంభవించాయి. ఆనాటి నుండి ఆయన కేవలం వేంకటస్వామిరావు కాదు, విశ్వగురువైన "ది మాస్టర్"గా రూపాంతరం చెందారు. తాను గ్రహించిన ఆ విశ్వశక్తిని, తనను ఆశ్రయించిన శిష్యులకు ప్రసారం చేస్తూ నూతన యోగానికి అంకురార్పణ చేశారు. మాస్టర్ సి.వి.వి ప్రవేశపెట్టిన యోగమార్గాన్ని "భృక్తరహిత తారక రాజయోగం" అని పిలుస్తారు. దీనిలోని అంతరార్థం అత్యంత గంభీరమైనది: భృక్తం అనగా అనుభవించబడినది లేదా గత జన్మల కర్మ వాసనల సంచయం. రహితం అంటే తొలగించడం. కర్మబంధాలను సమూలంగా దహించివేయడం. తారకం అంటే సంసార సాగరం నుండి తరింపజేసేది. జనన మరణ చక్రం నుండి విముక్తి ప్రసాదించేది. సంప్రదాయ యోగాలన్నీ దేహాన్ని వదిలి మోక్షాన్ని పొందే మార్గాన్ని బోధిస్తే, మాస్టర్ గారు మాత్రం సదేహ ముక్తిని ఆకాంక్షించారు. దేహం పాపపంకిలమైన కారాగారం కాదని, అది పరమాత్మ నివసించే పవిత్రమైన దేవాలయమని ఆయన భావించారు. ప్రాణాయామాది క్లిష్టమైన పద్ధతుల ద్వారా కుండలినీ శక్తిని కింది నుండి పైకి (సహస్రారానికి) మేల్కొల్పడం కాకుండా, విశ్వ ప్రాణశక్తిని భ్రూమధ్యం (ఆజ్ఞా చక్రం) నుండి కిందికి ప్రవహింపజేసి, దేహంలోని అణువణువునూ (కణజాలాన్ని) చైతన్యవంతం చేయడం ఈ యోగ సాధనలోని విశిష్టత. అనారోగ్యాన్ని, వృద్ధాప్యాన్ని జయించి భౌతిక అమరత్వాన్ని సాధించడమే ఈ నవ్య యోగ పరమావధి. ఈ యోగ సాధనలో కఠోరమైన ఆసనాలు, క్రియలు లేవు. కేవలం అచంచలమైన విశ్వాసం, శరణాగతి మాత్రమే ప్రధానం. 1922 మే 12వ తేదీన మాస్టర్ సి.వి.వి గారు తమ భౌతిక దేహాన్ని చాలించి మహాసమాధి చెందారు. కానీ, అది కేవలం భౌతికమైన పరిణామం మాత్రమే. సూక్ష్మ లోకాలలో ఆయన ఒక మహా చైతన్య జ్యోతిగా నిలిచి, కాలాతీతమైన స్థితిలో విశ్వవ్యాప్తంగా ఉన్న వేలాది మంది సాధకులను అనుక్షణం కంటికి రెప్పలా కాపాడుతూ మార్గదర్శనం చేస్తున్నారు."రాబోయే యుగం కుంభయుగం, ఆ యుగానికి అవసరమైన సరికొత్త ఆధ్యాత్మిక శక్తి నా ద్వారానే భూమికి చేరుతుంది" అని ప్రకటించిన మాస్టర్ గారి వాక్కు అక్షర సత్యం. ఆయన ఒక వ్యక్తి కాదు, ఒక మహత్తరమైన శక్తి. గురుపరంపరలో ఒక ధ్రువతార. మాస్టర్ సి.వి.వి గారి అడుగుజాడల్లో నడుస్తూ, నిరంతరం ఆయనను స్మరించే సాధకుడి జీవితం నిత్య కల్యాణం, పచ్చ తోరణం అనడంలో ఎటువంటి సందేహమూ లేదు.

# గజపతినగరంలో ప్రత్యేక బియ్యం విక్రయ కేంద్రం ప్రారంభం

## - ప్రారంభించిన రాష్ట్ర టిడిపి పాలిట్ బ్యూరో సభ్యురాలు గంట్యాడ శ్రీదేవి, ఏఎంసీ చైర్మన్ పీ.వీ.గోపాలరాజు



**గజపతినగరం, (రాజధాని వార్తలు):** తెల్ల రేషన్ కార్డు దారులకు నెలకు 10 కిలోల ప్రత్యేక బియ్యం అందుబాటులో ప్రజలకు నాణ్యమైన బియ్యాన్ని అందుబాటు ధరల్లో అందించేందుకు గజపతినగరంలో ప్రత్యేక బియ్యం విక్రయ కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ కేంద్రాన్ని పోలిట్ బ్యూరో సభ్యురాలు గంట్యాడ శ్రీదేవి వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ పి.వి గోపాల రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి నెలకు 10 కిలోల ప్రత్యేక బియ్యాన్ని కొనుగోలు చేసే అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఈ కేంద్రంలో స్టీమ్ బీపీటీ బియ్యం కిలో రూ.52, రా బీపీటీ బియ్యం కిలో రూ.50 చొప్పున విక్రయిస్తామని చెప్పారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నాణ్యమైన బియ్యాన్ని కొనుగోలు చేయాలని కోరారు. జిల్లాలో మొత్తం 32 ప్రత్యేక బియ్యం విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీటిలో 7 రైతు బజార్లు, 25 రైస్ మిల్లర్ల విక్రయ కేంద్రాలు ఉన్నాయి. జిల్లాలోని ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండేలా ఈ కేంద్రాలను గుర్తించి ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి మురళీధరన్, పి.ఎ.సి.ఎస్ అధ్యక్షులు ఎల్.బంగారు నాయుడు, పౌర సరఫరాల కార్పొరేషన్ జిల్లా మేనేజర్ బి.శాంతి, టిడిపి నాయకులు గేదెల ఈశ్వరరావు, నరవ శంకర్రావు, మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బి.వెంకట్రావు, మిల్లర్లు రాజా, అయ్యప్ప, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమంగా తరలిస్తే చర్యలు తీసుకోండి

## - 22 ఏ దరఖాస్తులను త్వరగా పరిష్కరించండి : జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి





**విజయనగరం, (రాజధాని వార్తలు):** ఇసుకను అక్రమంగా తర లించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి ఆదేశించారు. రెవెన్యూ సిబ్బంది నిర్లిప్తతను విడనాడాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సేవల పట్ల ప్రజా సానుకూలతను కనీసం 80 శాతానికి పెంచాలని, అదేవి ధంగా ప్రజల సంతృప్త స్థాయిని మెరుగుపర్చేందుకు అన్నిశాఖలు కృషి చేయాలని జిల్లా అధికారులను కలెక్టర్ కోరారు. పిజిఆర్ ఎస్ అర్జీల పరిష్కారం, ఐవిఆర్ఎస్ కాల్స్, వాట్సాప్ గవర్నెన్స్, ప్రభుత్వ పథకాల అమల్లో ప్రజా సానుకూలత, సర్ తదితర అంశాలపై కలెక్టరేట్ నుంచి సోమవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పిజిఆర్ఎస్ కు వచ్చే దరఖాస్తులను పరిశీలించి సాధ్యమైనంత వరకు ప్రజల సమస్యలను పరిష్కరించాలని, అవకాశం లేకపోతే వారికి తగిన పూర్తి వివరాలతో కారణాన్ని తెలియజేయాలని సూచించారు. 22 ఏ దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిశీలించి, వాటిని ఆ జాబితా నుంచి తొలగించాలని ఆర్డీవోలను ఆదేశించారు. ప్రజల సంతృప్త స్థాయిని పెంచేందుకు అన్ని శాఖలు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. పిజిఆర్ఎస్ ధరఖాస్తులకు సంబంధించి ఎట్టి పరిస్థితిలోనూ నిర్ణీత గడువు దాటకూడదని చెప్పారు.

ఐవిఆర్ఎస్ సర్వేలో అంతగా సానుకూలత వ్యక్తం కాని ప్రభుత్వ శాఖలపై కలెక్టర్ అసంతృప్తిని వ్యక్తం చేశారు. పనితీరు మెరుగుపర్చుకుని సానుకూలతను పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. సర్ ప్రక్రియపై సమీక్షిస్తూ, త్వరలో అడిషనల్ సీఈవోలు, ఈసీఐ లు వచ్చే అవకాశం ఉందన్నారు. జూలై 31న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటించడం జరిగిం దని చెప్పారు. వీటిపై వచ్చిన అన్ని అభ్యంతరాలను పరిశీలిం చాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ సిహెచ్ సత్తి బాబు, జిల్లా అధికారులు, ఆన్‌లైన్ ద్వారా ఆర్డిఓలు, తాహసీ ల్దార్లు, ఎంపిడిఓలు పాల్గొన్నారు.

# విమానాశ్రయ నిబంధనల మేరకే వైజాగ్ పేరు

## - ప్రజల్లో అపోహలు తొలగించాలి : మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పిలుపు

**విజయనగరం, (రాజధాని వార్తలు):** శ్రీ అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయానికి విమానాశ్రయ నిబంధనలు మేరకే వైజాగ్ పేరు పేర్కొనడం జరుగుతుందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగిన మీడియా సమావేశంలో పలు విషయాలను మంత్రి వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ సివిల్ ఏవియేషన్ అథారిటీ సూచనల మేరకు భోగాపురం అని కాకుండా వైజాగ్ పేరు పలకటం జరుగుతుందనీ, పేరుపై అపోహలను మీడియా మిత్రులు తొలగించాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సూచించారు. మనకు సమీపంలో ఉన్న శంషాబాద్ ఎయిర్పోర్ట్ విషయానికి వస్తే రంగారెడ్డి జిల్లాలో ఉన్నప్పటికీ హైదరాబాద్ లేదా శంషాబాద్ విమానాశ్రయం అని పేర్కొనడాన్ని ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. రెవెన్యూ పరంగా విజయనగరం జిల్లాలో భోగాపురం విమానాశ్రయం ఉన్నప్పటికీ వైజాగ్ అని పిలవడంలో తప్పులేదని నిబంధనల మేరకే వైజాగ్ పేరు ప్రస్తావించడం జరుగుతుందని గమనించాలన్నారు. భోగాపురం విమానాశ్రయంలో ఇప్పటికే 70% స్థానికులకే బ్లూ కాలర్ జాబులు ఇవ్వటం జరిగిందని, వైట్ కాలర్ జాబులకు కావలసిన అర్హత, అనుభవంతో పాటు నేర్పరితనం కోసం వేరే వారిని నియమించడం జరుగుతుందనీ, ఉద్యోగ విషయాలలో కూడా అపోహలు వద్దని మరొక్కసారి జిఎంఆర్ సంస్థతో మాట్లాడటం జరుగుతుందన్నారు. అలాగే ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన సూపర్ సక్సెస్ కావడంలో భాగస్వాములు అయిన ప్రతి ఒక్కరికి కూడా ప్రత్యేకించి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అభినందనలు తెలిపారు. జిల్లా అధికారి స్థాయి నుండి గ్రామ



స్థాయి అధికారి వరకు ప్రతి ఒక్కరు చాలా బాధ్యతతో పని చేయడంతో పాటు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు కూడా ప్రారంభ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందన్నారు. మన ప్రాంతానికి వచ్చిన ప్రధాని నరేంద్ర మోడీకి అపూర్వ స్వాగతం పలకాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన పిలుపు మేరకు కార్యక్రమాన్ని విజయవంతం చేయటానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి, ముఖ్యంగా మీడియా మిత్రులకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. అన్ని విభాగాలలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయడంతోనే ఎయిర్పోర్ట్ ప్రారంభం కార్యక్రమంలో ఎటువంటి లోపాలు జరగకుండా ప్రధాని మోడీ సభ సక్సెస్ కావడం చాలా సంతోషాన్ని కలిగిస్తుందన్నారు భోగాపురం విమానాశ్రయం రానున్న రోజులలో ఉత్తరాంధ్ర భవిష్యత్తును మార్చే గ్రోత్ ఇంజిన్ కావటం ఖాయమని మంత్రి పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని, ప్రజల్లో ఉన్న అపోహలను మీడియా మిత్రులు తొలగించాలన్నారు.

# రహదారి మరమ్మత్తులకై వినతి

## - కలెక్టరేట్లో వినతి పత్రం అందజేసిన భాజపా మండల పార్టీ అధ్యక్షుడు మేటికోటి భాస్కరరావు







**గజపతినగరం, (రాజధాని వార్తలు):** స్థానిక గజపతినగరం దిగువ వీధిలో గల దిగువ వీధి నుండి పైడితల్లి అమ్మవారి గుడి (బైపాస్ రోడ్డు) వరకు గల రహదారి చాలావరకు గుంతల మయం అయిందని, రహదారిని మరమ్మతులు చేయాలని కలెక్టరేట్లో ఫిర్యాదు చేయడం జరిగిందని భాజపా మండల పార్టీ అధ్యక్షుడు భాస్కర రావు విలేకరులకు తెలియజేశారు. ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ దిగువ వీధి నుండి పైడితల్లి అమ్మవారి గుడి వరకు గల రహదారి పూర్తిగా దెబ్బతిందని గుంతల మయంగా మారిందని అన్నారు. మండలంలో అధిక భాగం గ్రామాలకు ఇదే ప్రధాన రహదారి కావడంతో ప్రతిరోజు అధిక సంఖ్యలో విద్యార్థులు, మహిళలు, వృద్ధులు, రైతులు రాకపోకలు సాగిస్తుంటారని భాస్కర రావు అన్నారు. అటువంటి ఈ రహదారి అధ్వాన్నంగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. వర్షాకాలం కావడంతో రహదారిపై నీరు నిలిచి ఈ ప్రాంతం ప్రమాదాలకు కారణం అవుతోందని భాస్కరరావు చెప్పారు. ఈ కారణం చేత ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని దిగువ వీధి నుంచి పైడితల్లి అమ్మవారి గుడి (బైపాస్ రోడ్డు)వరకు ఉన్న రహదారిని తక్షణమే మరమ్మతులు చేసి శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు రవాణా, ప్రయాణంలో ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడవలెనని కలెక్టరేట్లో ఫిర్యాదు చేయడం జరిగిందని భాస్కరరావు విలేకరులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాజపా మండల పార్టీ ఉపాధ్యక్షులు మిత్తిపాటి ఈశ్వరరావు, అప్పన్న, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# తల్లిపాలతోనే పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం

## - ఆగస్టు ఒకటి నుంచి ఏడవ తేదీ వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు : ఐ.సి.డి.ఎస్ పర్యవేక్షకురాలు జానకి





**గజపతినగరం, (రాజధాని వార్తలు):** తల్లి పాలే బిడ్డకి సంపూర్ణ ఆరోగ్యాన్ని ఇస్తాయని, తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం అని ఐసిడిఎస్ పర్యవేక్షకురాలు జానకి అన్నారు. బిడ్డకు పాలివ్వడం అనేది ఎంపిక కాదు, అది ఒక నిబద్ధత అని జానకి అన్నారు. గజపతి నగరం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఎస్.లింగాలవలస సెక్టార్ పరిధిలోను అన్ని అంగన్వాడీ కేంద్రాలలో సోమవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ప్రతి ఏటా ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆమె అన్నారు.

ఈ నేపథ్యంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి రాజేశ్వరి ఆదేశాల మేరకు సూపర్వైజర్ జానకి పర్యవేక్షణలో తల్లి పాల ప్రాముఖ్యత పై అవగాహన కల్పించారు. తల్లి పాలు బిడ్డకు అమృతం అని, పుట్టిన గంటలోపే బిడ్డకు తల్లిపాలు పట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# 36 సంవత్సరాల పాటు నిరంతరంగా, నిబద్ధతతో సేవలందించిన స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ సుబ్బలక్ష్మికి ఘన వీడ్కోలు...అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్





**అనకాపల్లి, (రాజధాని వార్తలు):** రెవెన్యూ శాఖలో 36 సంవత్సరాల పాటు అంకితభావంతో సుదీర్ఘంగా సేవలందించిన స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ యస్.వి.ఎస్.సుబ్బలక్ష్మికి సోమవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పదవీ విరమణ సందర్భంగా ఆత్మీయ వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో 36 సంవత్సరాల పాటు నిరంతరంగా, నిబద్ధతతో పనిచేసి పదవీ విరమణ పొందిన సుబ్బలక్ష్మికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల సమస్యలకు సంబంధించిన పిజిఆర్ఎస్ అర్జీలను నిరంతరం ఫాలో అప్ చేస్తూ, క్వాలిటీతో పరిష్కారమయ్యేలా చూశారని, వారానికి 300 నుండి 350 వరకు వచ్చే దరఖాస్తులను పెండింగ్ లేకుండా క్లియర్ చేయడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. వృత్తి పట్ల అంకితభావం ఎలాంటి ఒత్తిడినైనా ప్రశాంతంగా స్వీకరిస్తూ, పై అధికారులకు ఎలాంటి భారం కలగకుండా బాధ్యతలను నెరవేర్చారని తమకు ఒక "రోల్ మోడల్" (ఆదర్శ అధికారి) అని అభివర్ణించారు. భావి విశ్రాంత జీవితం ఆయురారోగ్యాలతో గడవాలని ఆకాంక్షించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్ మాట్లాడుతూ "ఎంత పని ఒత్తిడి ఉన్నా ప్రశాంతంగా, నవ్వుతూ బాధ్యతలను పూర్తిచేసే సుబ్బలక్ష్మి మా అందరికీ ఆదర్శమని, ఆమె సేవలకు మన స్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేశారు". జిల్లా రెవెన్యూ అధికారి వై.సత్యనారాయణ మాట్లాడుతూ సుబ్బలక్ష్మి 36 సంవత్సరాల పాటు వివిధ శాఖల్లో నిజాయితీ, నిబద్ధత, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి ప్రభుత్వ సేవకు విశేష కృషి చేశారని కొనియాడారు. సహోద్యోగులతో స్నేహపూర్వకంగా మెలుగుతూ, ప్రజా సమస్యల పరిష్కారంలో చూపిన అంకితభావం అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. పదవీ విరమణ అనేది ఉద్యోగ జీవితానికి ముగింపు మాత్రమేనని, సేవా భావానికి కాదని పేర్కొంటూ, ఆమె ఆరోగ్యంగా, ఆనందంగా కుటుంబ



సభ్యులతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. పదవీ విరమణ పొందిన స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ యస్.వి.ఎస్. సుబ్బలక్ష్మి మాట్లాడుతూ, తన సుదీర్ఘ అనుభవాలను పంచుకుంటూ, జిల్లా యంత్రాంగానికి పిజిఆర్ఎస్ (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రసల్ సిస్టమ్) పనితీరు మెరుగుపరచడంపై నిరంతరం పనిచేసినట్లు తెలిపారు. 2004లో డిప్యూటీ కలెక్టర్గా పదోన్నతి పొంది, గోదావరి భూసేకరణ, హైదరాబాద్ తాగునీటి సరఫరా ప్రాజెక్టు కోసం దాదాపు 6,000 ఎకరాల భూసేకరణ ప్రక్రియలో కీలక పాత్ర పోషించానని, మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీలో 'జనరల్ మేనేజర్గా పనిచేస్తూ దాదాపు 500 మంది సిబ్బంది పరిపాలన చేశానని, అలాగే ఘట్కేసర్ జోనల్ ఆఫీసర్గా (భూ విభాగం) బాధ్యతలు నిర్వహించానని తెలిపారు. భూ పరిపాలన ప్రధాన కమిషనర్" మరియు రెవెన్యూ కార్యాలయంలో అసిస్టెంట్ సెక్రటరీగా 4 ఏళ్లు పనిచేసిన కాలంలో ఆటో-మ్యూటేషన్, వన్-టైమ్ కన్వర్షన్, మీ-సేవ ద్వారా వాటర్ టాక్స్ చెల్లింపుల వంటి డిజిటల్ రెవెన్యూ సంస్కరణలలో భాగస్వామి అయ్యానని చెప్పారు.తన కెరీర్లో ఎందరో సీనియర్ ఐఏఎస్ అధికారులతో పనిచేసే అవకాశం లభించిందని పేర్కొన్నారు. ప్రస్తుత కలెక్టర్ పనితీరు చాలా డైనమిక్గా, ప్రతీ అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించేలా ఉందని కొనియాడారు. ప్రజల నుంచి వచ్చే అర్జీలను కలెక్టర్ స్వయంగా పరిశీలిస్తూ చాలా ప్రాధాన్యత ఇస్తున్నారని గుర్తు చేశారు.

# పేదల ఇంట వైద్య వెలుగులు..100వ రోజుకు నారాయణ ఆన్ వీల్స్

## - పేదల ఇళ్ల వద్దకే ఉచిత వైద్యం - కేక్ కట్ చేసి 100వ రోజు సంబరాలు జరుపుకున్న నేతలు, వైద్యాధికారులు - నెల్లూరులో సెంచరీ కొట్టిన నారాయణ నేత్ర జ్యోతి & దంత సురక్ష - 54వ డివిజన్ జనార్దన్ రెడ్డి కాలనీలో కేక్ కటింగ్ - వైభవంగా జరుగుతున్న ఉచిత వైద్య శిబిరం



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరంలో పేద ప్రజల ఆరోగ్యం లక్ష్యంగా సాగుతున్న సంక్షేమ యజ్ఞం నేటితో ఒక మైలురాయిని చేరుకుంది. రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సొంత నిధులతో 3కోట్ల భారీ వ్యయంతో ప్రారంభించిన నారాయణ ఆన్ విల్ వాహనం ద్వారా నేత్ర జ్యోతి మరియు దంత సురక్ష ఉచిత వైద్య శిబిరాలు ఈరోజు విజయవంతంగా 100వ రోజుకు చేరుకున్నాయి. నారాయణ ఆన్ వీల్స్ క్లినిక్ వాహనం ద్వారా నేరుగా ప్రజల ఇళ్ల వద్దకే ఉచిత వైద్య సేవలు అందిస్తూ మంత్రి నారాయణ ప్రజాదరణ పొందుతున్నారు...ఇందులో భాగంగా సోమవారం 54 డివిజన్లోని జనార్దన్ రెడ్డి కాలనీలో నారాయణ నేత్ర జ్యోతి దంత సురక్ష వందరోజుల కార్యక్రమాన్ని నిర్వహించారు..ముందుగా నాయకులు వైద్యులు 100 రోజులకు సంబంధించి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు... అనంతరం 53, 54 డివిజన్ క్లస్టర్ ఇంచార్జ్ జహీర్ మాట్లాడాతూ...నేత్ర జ్యోతి మరియు దంత సురక్ష ఉచిత వైద్య శిబిరాలు నేటితో విజయవంతంగా 100వ క్యాంప్కు చేరుకోవడం పట్ల జహీర్ హర్షం వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులకు భిన్నంగా సంక్షేమం, అభివృద్ధితో పాటు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండటమే లక్ష్యంగా సాగుతున్న ఈ కార్యక్రమంలో ఇప్పటివరకు నేత్ర జ్యోతి ద్వారా 11,000 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 6,500 మందికి ఉచిత కళ్లద్దాలు, 200 మందికి పైగా ఉచిత శస్త్రచికిత్సలు పూర్తి చేశారని ఆయన తెలిపారు. అలాగే దంత సురక్ష ద్వారా 6,500 మందికి పరీక్షలు చేసి, 2,500 మందికి ఆస్పత్రులు మరియు నారాయణ ఆన్ వీల్స్ క్లినిక్ ఉచిత చికిత్సలు అందించారని పేర్కొన్నారు. దీంతో పాటు గత వారంలోనే మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాలల్లో చదువుతున్న 10,000 మంది పేద విద్యార్థులకు 6,000 నుండి 7,000 విలువ చేసే ఉచిత సైకిళ్లను పంపిణీ చేశారని జహీర్ వివరించారు. అలాగే పారిశ్రామికవేత్తల సహకారంతో నెల్లూరు లోని 15 మున్సిపల్ హైస్కూళ్లను ఒక్కో పాఠశాలకు 15 నుండి 20 కోట్ల వ్యయంతో కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. సొంత నిధులతో ప్రత్యేక వాహనాలను నేరుగా పేదల ఇళ్ల వద్దకే పంపి వైద్య సేవలు అందిస్తున్న మంత్రి నారాయణని గెలిపించుకున్నందుకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు సంతోషిస్తున్నాయని, ప్రజలందరూ ఆయనను ముక్తకంఠంతో ఆశీర్వదిస్తున్నారని ఈ సందర్భంగా జహీర్ తెలియజేశారు. అనంతరం వైద్యాధికారిణి డాక్టర్ సుధా మాట్లాడుతూ జనం కోసమే నేను, జనంతోనే నేను' అనే భావనతో డాక్టర్ పొంగురు నారాయణ ప్రజల ఆరోగ్యం, సంక్షేమం కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారని. ఒక వృద్ధురాలి కష్టాన్ని చూసి చలించిన నారాయణ గత మార్చి నుండి నారాయణ నేత్ర జ్యోతి మరియు నారాయణ దంత సురక్ష' కార్యక్రమాల ద్వారా ఉచిత వైద్య శిబిరాలను ప్రారంభించి, 5 నెలలుగా నిరంతరాయంగా నిర్వహిస్తున్నారన్నారు.. సీనియర్ డాక్టర్లు, టెక్నీషియన్లతో నేరుగా ప్రజల వద్దకే వెళ్లి వైద్యం అందిస్తున్న ఈ శిబిరాల్లో ఇప్పటివరకు దాదాపు 1,100 మందికి ఉచిత పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి 6,000 నుండి 7,000 ఉచిత కంటి అద్దాలను పంపిణీ చేశారన్నారు. అంతేకాకుండా, చిన్నతనంలోనే కంటి చూపు లోపాలను సవరించకపోతే భవిష్యత్తులో ఇబ్బంది ఎదురవుతుందనే ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి శనివారం విద్యార్థుల కోసం ప్రత్యేక కంటి పరీక్షలు నిర్వహిస్తున్నాం అని తెలిపారు..నెల్లూరు అంటే నారాయణ, నారాయణ అంటే నెల్లూరు అని కొనియాడుతూ ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నందుకు నారాయణకి ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో డాక్టర్ రఫీ, శేఖర్, కోఆప్షన్ సభ్యులు జమీర్, ప్రెసిడెంట్ షాహిద్, బి ఎల్ సి బాబు, పద్మ, హుస్సేన్ బీ, తదితరులు పాల్గొన్నారు.


# అస్సాంకు వరద బాధితులకు మన వంతు సాయం అందిద్దాం : అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్



**అనకాపల్లి, (రాజధాని వార్తలు):** అస్సాం వరద సహాయ నిధికి సంబం ధించి ఇప్పటివరకు సుమారు 6 లక్షలు వసూలయ్యాయని అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ తెలిపారు. 10 లక్షలు సేకరణ లక్ష్యంగా నిర్ణయించామని వెల్లడించారు. అస్సాం వరద సహాయ నిధికి సంబంధించి ఇప్పటివరకు సుమారు 6 లక్షలు వసూలయ్యాయని, ఇంకా 4 లక్షల నిధులు సేకరించాల్సి ఉందని, వివిధ శాఖల భాగస్వామ్యంతో హెల్త్, హయ్యర్ ఎడ్యుకేషన్, పంచాయతీ రాజ్, రెవెన్యూ, ఐసిడిఎస్ శాఖలతో పాటు ప్రైవేట్ కళాశాలలు కూడా విరాళాలు సేకరిస్తున్నాయని తెలిపారు. విద్యుత్/విద్య శాఖలో ఉన్న సుమారు 4,000 మంది ఉద్యోగులందరికీ ఈ సందేశం సరిగ్గా చేరితే లక్ష్యం సులభంగా పూర్తవుతుందని పేర్కొన్నారు. సోమవారం మరియు మంగళవారం సాయంత్రంలోపు అన్ని ఆఫీసుల నుండి విరాళాల మెసేజ్ ఉద్యోగులకు చేరవేసి నిధులు పూర్తి చేయాలని వచ్చిన నిధులను చెక్కు ద్వారా అస్సాంలోని సంబంధిత డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్కి నేరుగా నిధులు ట్రాన్స్ఫర్ చేయడానికి చెక్కు సిద్ధం చేస్తామన్నారు. ఈశాన్య రాష్ట్రాల్లో ఏదైనా విపత్తు వచ్చినప్పుడు మిగతా ప్రాంతాల నుండి సహాయం అందడానికి సమయం పడుతుంది. వస్తువులను ఇక్కడి నుండి రవాణా చేయడం కంటే, నేరుగా నిధులు ఇస్తే అక్కడ బాధితులకు అవసరమైన వాటర్ ఫిల్టర్లు, దుప్పట్లు, శానిటరీ ప్యాడ్లు, టార్పాలిన్ షీట్లు, వంట పాత్రలు వంటివి కొనుగోలు చేసుకోవడానికి ఉపయోగపడుతుందని, అనకాపల్లి జిల్లా ఉద్యోగులందరూ తమ వంతుగా సహాయం అందించి ఈ మంచి కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్, సిపిఓ ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

# అర్జీదారుల సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వహించరాదు

## - భూసంబంధిత సమస్యలను రెవెన్యూ క్లినిక్ ద్వారా సత్వరమే పరిష్కరించాలి - పిజిఆర్.ఎస్ కు-170, రెవెన్యూ క్లినిక్కు 145 అర్జీలు : అనకాపల్లి జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్









**అనకాపల్లి, (రాజధాని వార్తలు):** అనకాపల్లి జిల్లాలోని పి జి ఆర్ ఎస్, రెవెన్యూ క్లినిక్లకు వచ్చే అర్జీదారుల సమస్యలను అధికారులు వ్యక్తిగతంగా క్షేత్ర స్థాయిలో పర్యటించి అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కరించాలని వివిధ శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన పి.జి.అర్.ఎస్, రెవెన్యూ క్లినిక్ ల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జాయింట్ కలెక్టర్ శౌర్యా మాన్ పటేల్, డి.ఆర్వో వై.సత్యనారాయణరావులు పాల్గొని జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ శాఖలకు అందిన అర్జీల స్థితిగతులపై నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో కలెక్టర్ పలు శాఖల అధికారుల నిర్లక్ష్య వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల నుంచి వచ్చిన వినతులపై క్షేత్రస్థాయి పరిశీలన జరపకుండా, అర్జీలను పెండింగ్లో పెట్టడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి అర్జీపై అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి నేరుగా పరిశీలన జరపాలని, కార్యాలయాలకే పరిమితమై అర్జీలను నామ మంత్రముగా ముగించవద్దని ఆదేశించారు. రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి సమస్యలను పరిశీలిస్తుంటే, టూరిజం మరియు దేవాదాయ శాఖ, అధికారులు ఎందుకు వెళ్లడం లేదని నిలదీశారు. పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ పురోగతి లేకపోవడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రెసిడెన్షియల్ స్కూల్స్ మరియు సంక్షేమ శాఖ, వెల్ఫేర్ రెసిడెన్షియల్ కోఆర్డినేటర్లు, తమ బాధ్యతల పట్ల జవాబుదారీతనంతో వ్యవహరించాలని స్పష్టం చేశారు. లేబర్ మరియు కామర్షియల్ టాక్స్ సిబ్బందికి సంబంధించిన ప్రమోషన్లు, పోస్టింగ్లు మరియు పెండింగ్ వినతులను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. సెర్ప్ అందిన అర్జీల పరిష్కార వేగాన్ని పెంచి, అన్ని అర్జీలను వెంటనే క్లియర్ చేయాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, ప్రజలను తిప్పించుకునే అధికారులపై శాఖాపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిర్దేశిత సమయంలోగా ప్రతి ఫిర్యాదును నాణ్యతతో పరిష్కరించాలని స్పష్టం చేశారు.

పి.జి.అర్.ఎస్ లో 170, రెవిన్యూ క్లినిక్ లో 145 అర్జీలు మొత్తం



315 అర్జీలు అందాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## RAJADHANI CLASSIFIEDS Ad. Call

9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబంధాలు, డైవోర్స్స్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎష్టానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి ప్రాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# నేడు బీసీ రక్షణ చట్టంపై కీలక భేటీ

## - రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



**అమరావతి, (రాజధాని వార్తలు):** కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా బీసీ రక్షణ చట్టం తుది రూపు ఇవ్వడానికి సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా విజయవాడలోని ఓ హోటల్‌లో కీలక సమావేశం బుధవారం నిర్వహించనున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బీసీలను అన్ని రంగాల్లో ముందంజలో నిలిపేలా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. దీనిలో భాగంగా, బీసీ రక్షణ చట్టాన్ని తీసుకురావడానికి చర్యలు ప్రారంభించామన్నారు. బీసీలను కులాలు, వృత్తుల పేరుతో దూషించినా, వారిపై దాడులకు, దౌర్జన్యాలకు దిగినా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం మాదిరిగా రక్షణ చట్టం రూపొందిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. బీసీలపై జరిగే దాదాపు 15 రకాల దాడులు, వేధింపులను ఈ చట్టం కింద నేరాలు గుర్తిస్తామన్నారు. బీసీ రక్షణ చట్టంలో భాగంగా కేసుల సత్వర పరిష్కారానికి ప్రత్యేక కోర్టులు కూడా ఏర్పాటు చేయనున్నామన్నారు. గత సాధారణ ఎన్నికల ముందు అధికారంలోకి వచ్చిన తరవాత బీసీ రక్షణ చట్టం తీసుకొస్తామని సీఎం చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, ఇప్పటికే చట్ట రూపకల్పనకు పలు పర్యాయాలు కేబినెట్‌లో ఉన్న ఎనిమిది మంది బీసీ మంత్రులు పలు పర్యాయాలు భేటీ అయ్యామన్నారు. భారత రాజ్యాంగానికి లోబడి పలు చట్టాలను పరిశీలించి, అధికారులు బీసీ రక్షణ చట్టానికి తుది రూపు తీసుకొచ్చారన్నారు. ఈ ముసాయిదా చట్టాన్ని తుది రూపు ఇచ్చే క్రమంలో బీసీ సామాజిక వర్గానికి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, మంత్రులతో కీలక భేటీ విజయవాడలోని మురళీ ఫార్చ్యూన్‌లో బుధవారం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో తనతో పాటు ఏడుగురు బీసీ మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్ యాదవ్, కొలుసు పార్థసారథి, వాసంశెట్టి సుభాష్, కొండపల్లి శ్రీనివాస్ సహా హోం మంత్రి అనిత, న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ కూడా హాజరుకానున్నారన్నారు. వారితో పాటు బీసీ సామాజిక వర్గానికి చెందిన 30 మంది ఎమ్మెల్యేలు, నలుగురు ఎమ్మెల్సీలు, ఆరుగురు ఎంపీలు ఈ సమావేశం పాల్గొననున్నట్లు తెలిపారు. వారిచ్చే సూచనలు, సలహాలు పరిగణలోకి తీసుకుని బీసీ రక్షణ చట్టానికి తుది రూపు ఇచ్చి, సీఎం చంద్రబాబునాయుడుకు అందజేయనున్నామన్నారు. బీసీల అభ్యున్నతికి, గౌరవ ప్రదమైన జీవనానికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. దేశంలోనే బీసీలకు సంబంధించి ప్రత్యేక రక్షణ చట్టం తెస్తున్న తొలి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలవనుందని మంత్రి సవిత తెలిపారు.

# సీ ఎం రిలీఫ్ అందించిన ఎమ్మెల్యే, డిసిసిబి చైర్మన్లు

**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట, పెద్దాపురం పట్టణాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ. 4.83 లక్షలు విలువ చేసే చెక్కులను పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు), అలాగే టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజులు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ. 4.83 లక్షలతో అయిదుగురు లబ్ధిదారులకు ఈ చెక్కులను అందిస్తున్నట్టు చెప్పారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాల వైద్యానికి ముఖ్య మంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బడుగు శ్రీకాంత్, యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, బలుసు వాసు, కంటే జగదీశ్ మోహన్, వల్లూరి దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

# మండలి వెంకట కృష్ణారావు 101వ జయంతి వేడుకలు



**హనుమాన్ జంక్షన్, (రాజధాని వార్తలు):** మండలి వెంకటకృష్ణారావు దివిసీమ ప్రాంత అభివృద్ధికి విశేష కృషి చేశారని పంచాయతీ కార్యదర్శి బి.సుభాష్ కుమార్ అన్నారు. దివిసీమ గాంధీ, ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు 101వ జయంతి వేడుకలను బాపులపాడు మండలం కానుమోలు పంచాయతీ కార్యాలయంలో ఈవో సుభాష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పంచాయతీ సిబ్బంది, సచివాలయం ఉద్యోగులతో కలిసి మండలి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఈవో సుభాష్ కుమార్ మాట్లాడుతూ భాష కోసం జాతి కోసం జీవించిన వారు చిరంజీవులు అవుతారనేందుకు ప్రత్యక్ష నిదర్శనం మండలి వెంకటకృష్ణారావు జీవితం అని అన్నారు. 1957లో ఎంపీగా గెలిచిన కృష్ణారావు దివిసీమకు విద్యుత్ సౌకర్యం,టెలిఫోన్ సౌకర్యం, కోడూరుకు రోడ్డు సౌకర్యం, మున్సిఫ్ కోర్టు,ఎదురుమొండి పంపింగ్ స్కీం,అవనిగడ్డలో ప్రభుత్వ ఆసుపత్రి సౌకర్యం, ప్రభుత్వ హైస్కూల్, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసి విద్యాభివృద్ధికి విశేష కృషి చేశారన్నారు. అవనిగడ్డలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ శిక్షణ కేంద్రం ద్వారా 200 మంది ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించారని తెలిపారు. హిందీ ప్రచారక్ శిక్షణ సౌకర్యం, మత్స్యకారుల కోసం ఆశ్రమ పాఠశాల ఏర్పాటు చేశారన్నారు. విద్యా శాఖ మంత్రిగా కృష్ణారావు కీలక సంస్కరణలు ప్రవేశపెట్టారన్నారు. పరీక్షల్లో కాపీ సంస్కృతి అరికట్టిన మొట్టమొదటి విద్యా శాఖ మంత్రి కృష్ణారావు అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రతి ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఒకే ఒక్క విద్యా శాఖ మంత్రి కృష్ణారావు అని ఈవో అన్నారు. ఉపాధ్యాయ దినాన్ని గురు పూజోత్సవంగా ప్రకటించారని, ఉమ్మడి రాష్ట్రంలో కృష్ణారావు అనేక యూనివర్సిటీలు ఏర్పాటు చేశారన్నారు. విద్యా వ్యవస్థలో కీలక సంస్కర్తగా, తెలుగు భాష అభివృద్ధికి ప్రప్రథమ ప్రపంచ తెలుగు మహాసభల నిర్వాహకునిగా, దివిసీమ ఉప్పెన అనంతరం ఏడాదిలోనే దివ్యసీమగా తీర్చిదిద్దిన కృష్ణారావు సేవలకు గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం అధికార భాషా సంఘానికి కృష్ణారావు పేరును పెట్టడం, అధికారికంగా కృష్ణారావు జయంతి నిర్వహించడం గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# థింసా నృత్యం గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించడం యావత్ ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణం

## - గిరిజన, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

**అమరావతి, (రాజధాని వార్తలు):** భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవంలో 13 వేల మంది గిరిజన విద్యార్థినులు ప్రదర్శించిన థింసా నృత్యం గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించడం యావత్ ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రులు, అధికారులు గిరిజన బాలికలను అభినందించారు. థింసా నృత్యం మా గిరిజనుల ఆత్మగౌరవానికి, సంస్కృతికి, సంప్రదాయాలకు ప్రతీక. అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయానికి పేరు పెట్టినందుకు కృతజ్ఞతగా, ఆనందాన్ని వ్యక్తం చేస్తూ గిరిజన బాలికలు థింసా నృత్యం చేశారు. పండుగైనా, పెళ్లైనా, శుభకార్యమైనా థింసా నృత్యంతో ఆనందాన్ని పంచుకోవడం మా గిరిజన సంప్రదాయం. మా ఆనందాన్ని, మా సంస్కృతిని రాజకీయ కోణంలో చూడటం దురదృష్టకరం. గిరిజన సంస్కృతిపై అవగాహన లేకుండా దుష్ప్రచారం చేయడం బాధాకరం. గిరిజన బాలికల ప్రతిభను ప్రశంసించాల్సిన సమయంలో అవహేళన చేయడం సమంజసం కాదు. ఐఏఎస్ అధికారి పి.వి. రమేష్ వంటి అనుభవజ్ఞులు కూడా ఇలాంటి వ్యాఖ్యలు చేయడం మరింత విచారకరం. ఇది కేవలం ఒక నృత్య ప్రదర్శన కాదు... గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీక. థింసాను అవమానించడం అంటే గిరిజన సంస్కృతిని అవమానించినట్లే. యావత్ భారతదేశం గిరిజన బాలికలను అభినందిస్తుంటే కొందరు విమర్శించడం సరైన వైఖరి కాదు. భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి కొత్త అధ్యాయం. “ఎర్ర బస్సు కూడా రాదు” అన్న ప్రాంతానికి అంతర్జాతీయ విమానాశ్రయం తీసుకొచ్చిన ప్రభుత్వానికి గిరిజన సమాజం కృతజ్ఞతలు తెలియజేయడం ఓర్వలేకపోతున్నారు. గిరిజన పిల్లల ప్రతిభను రాజకీయ విమర్శలకు బలిచేయొద్దు. థింసా మా సంప్రదాయం ... మా సంస్కృతి... మా గుర్తింపు.. మా గౌరవం. గిరిజనుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలి.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan